చట్టం

## అల్లు అర్జున్ పై మాకేం కోపం?



- సినిమాలను ప్రోత్సహించే ప్రభుత్వం మాది
- మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలు

02

రాజకీయం

## మహిళ చనిపోతే అరెస్ట్ చేయవద్దా?



- అల్లు అర్జున్ పై ఎలాంటి కక్ష లేదు
- బీజేపీ నేతల మొసలి కన్నీరు
- ఏ నటుడిపై కాంగ్రెస్ కు కోపం లేదు
- పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ కీలక వ్యాఖ్యలు

02

అనుభవం

## కుల రాజకీయాలపై నితిన్ గడ్కరీ వ్యాఖ్యలు



- కులం పేరుతో ఎన్నికల్లో గెలిచిన నాయకులు తమ వర్గానికి ఏమి చేయరని పేర్కొన్న కేంద్రమంత్రి

02

ANN తెలుగు

Follow: @ANNTELUGU

15-12-2024

# మహా పత్రిక

ఆదివారం, హైదరాబాద్  సంపుటి- 22  సంచిక- 14  పేజీలు-08  వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI  REGISTERED NUMBER: APTEL/2003/9316  WWW.EPAPER.MAHAADAILY.COM



**కంది రామచంద్రారెడ్డి**

**వీకెండ్ అనాలసిస్**

తెలంగాణ పాలిటిక్స్ హైవోల్టేజ్ కు చేరాయి. అల్లు అర్జున్ అరెస్ట్ వ్యవహారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాహసానికి నిదర్శనం. ఒత్తిళ్ళు ఉన్నా ఈ అరెస్ట్ ద్వారా తాను పట్టుదల ప్రదర్శించారు. చట్టం ముందు అందరూ సమానమేనంటూ సామాన్యుల పక్షం వహించారు. ఈ అరెస్ట్ వల్ల ప్రభుత్వానికి లాభమా? నష్టమా? అంటే ఖచ్చితంగా నష్టం కాదు. రేవంత్ సామాన్యుల హీరోగా ప్రజల్లో ముద్ర వేయించుకున్నాడు. మరోవైపు కేటీఆర్ అరెస్ట్ ఖాయమన్న వాతావరణం ఏర్పరిచారు. సెలబ్రిటీలకు మద్దతుగా కేటీఆర్, ఇతర రాజకీయ నాయకులు ప్రకటనలు చేయగా, తాను సామాన్యులపక్షం.. బాధితుల పక్షమని రేవంత్ ప్రకటించుకోవడం వెనుక భారీ వ్యూహం ఉంది.

- తాజా రాజకీయ పరిణామాలపై ఎఎన్ఎన్ సిఈవో, జర్నలిస్ట్ కంది రామచంద్రారెడ్డి వీకెండ్ ఎనాలసిస్

ఎడిటోరియల్ పేజీ 4లో

## ఎమర్జెన్సీతో దేశాన్ని జైలుగా మార్చిన కాంగ్రెస్

- ప్రధాని నరేంద్ర మోడీ ఫైర్
- రాజ్యాంగ చర్చకు జవాబు
- 2047 నాటికి దేశం అభివృద్ధి చెందిన దేశంగా హోదా సాధిస్తుంది



వివరాలు 3లో

## ఎస్సీ వర్గీకరణకు మేం అనుకూలం

**హైదరాబాద్, మహా:** ఎస్సీ వర్గీకరణ విషయమై సీఎం రేవంత్ రెడ్డి తాజాగా కీలక హామీ ఇచ్చారు. ఎస్సీ వర్గీకరణకు తాము అనుకూలంగా ఉన్నామన్నారు. అందుకు సంబంధించిన ప్రక్రియను త్వరలోనే చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. శనివారం హైదరాబాద్ లోని ఓ హోటల్ లో ఏర్పాటు చేసిన గ్లోబల్ మాదిగ డే 2024 కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

వివరాలు 2లో

### బంగారం ధరలు

| | |
|---|---|
| 24 క్యారెట్ | 77,620 |
| 22 క్యారెట్ | 71,150 |
| సిల్వర్ (కేజీ) | 92,000 |

### స్టాక్ మార్కెట్

| | |
|---|---|
| సెన్సెక్స్ ↗ | 81,690.63 |
| నిఫ్టీ ↗ | 24,680.05 |

### ఈరోజు చికెన్ ధరలు

1 కేజీ రిటైల్ ధర ₹

| చికెన్ | స్కిన్ లెస్ | బోన్ లెస్ |
|---|---|---|
| 170 | 210 | 220 |

హోల్ సేల్ ధర ₹

| చికెన్ | స్కిన్ లెస్ | బోన్ లెస్ |
|---|---|---|
| 190 | 230 | 250 |

### ఈరోజు గుడ్డు ధరలు

| | 1 పీస్ ₹ | ట్రే |
|---|---|---|
| ఎన్ఈసీసీ గుడ్డు ధర | 6.20 | 186 |
| హోల్ సేల్ గుడ్డు ధర | 6.20 | 186 |
| రిటైల్ గుడ్డు ధర | 6.57 | 197.16 |

## గురుకులాల ప్రక్షాళనకు

# ప్రభుత్వం సిద్ధం

- చిత్తశుద్ధితో గురుకులాల ప్రక్షాళన
- చిలుకూరులో గురుకుల పాఠశాలను సందర్శించిన సీఎం రేవంత్ రెడ్డి
- కామన్ డైట్ ప్రారంభించిన సీఎం
- చిన్నారులతో కలిసి మధ్యాహ్న భోజనం
- అదే బాటలో మంత్రులు



"గురుకులాల ప్రక్షాళన కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పదేళ్లుగా బీఆర్ఎస్ సర్కారు డైట్ ఛార్జీలు పెంచలేదని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక గురుకులాల డైట్ ఛార్జీలు పెంచామని పేర్కొన్నారు. 40 శాతం డైట్ ఛార్జీలు, 200 శాతం కాస్మోటిక్ ఛార్జీలు పెంచడం చరిత్ర అని సీఎం అన్నారు.

జిల్లాల్లో మంత్రులందరూ గురుకులాల బాట పట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రంగారెడ్డి జిల్లాలో కార్యక్రమం ప్రారంభించగా మంత్రులందరూ ఆయా జిల్లాల్లో గురుకులాలను సందర్శించి విద్యార్థులతో మధ్యాహ్న భోజనం చేశారు."

మహా / హైదరాబాద్

వివరాలు 2లో



## మాట్లాడాలని ఉన్నా..

# మాట్లాడలేక పోతున్నా

- విడుదల అనంతరం మీడియాతో అల్లు అర్జున్
- రెండు సార్లు మీడియా సమావేశం
- రేవతి కుటుంబాన్ని ఆదుకుంటాం
- అల్లు అర్జున్ ఇంటికి సినీ ప్రముఖుల క్యూ

**హైదరాబాద్, మహా:** పాన్ ఇండియా స్టార్ అల్లు అర్జున్ శనివారం విడుదలయ్యారు. 'పుష్ప 2: ది రూల్' ప్రీమియర్ షోలో రేవతి అనే మహిళ మరణించిన కేసులో శుక్రవారం హైదరాబాద్ పోలీసులు ఆయనను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. శనివారం ఉదయం 6:45 గంటలకు చంచల్ గూడ జైలు నుంచి ఆయన విడుదల అయ్యారు.

మిగతా 2లో

## అల్లు అర్జున్ అరెస్ట్ బాధాకరం

- ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్



వివరాలు 2లో

## అల్లు అర్జున్ పై ప్రభుత్వానికి కక్ష లేదు

### నిర్మల్ జిల్లాలో మంత్రి సీతక్క

**నిర్మల్, మహా:** చట్టం ఎవరికి చుట్టం కాదని తన పని తాను చేసుకుంటూ వెళుతుందని రాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు. నిర్మల్ జిల్లా కడెం మండలంలోని మారుమూల అటవీ ప్రాంతంలోగల గంగాపూర్ గ్రామంలోని వంతెన శంకుస్థాపనకు వచ్చిన మంత్రి సీతక్క..

మిగతా 2లో



## రూ.5 వేల కోట్లతో యంగ్ ఇండియా

# సమీకృత విద్యాలయాల నిర్మాణం

### పేదోళ్ల పిల్లలు ధనవంతుల పిల్లల్లా చదవాలి

- ఇచ్చిన హామీలే కాక ఇవ్వని వాటిని కూడా అమలు చేస్తున్నాం
- ప్రతి నియోజకవర్గంలో 150 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్కూల్
- అభివృద్ధి, సంక్షేమం మాకు రెండు కళ్ళు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**ఖమ్మం, మహా:** పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు తోడ్పడే విధంగా ఇందిరమ్మ ప్రభుత్వం కామన్ డైట్ కార్యక్రమాన్ని అమలు చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం మంత్రి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండలం, మహ్మదాపురం లోని గిరిజన గురుకుల బాలుర పాఠశాల, కళాశాలలో కామన్ డైట్ మెనూ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేదోని పిల్లలు కూడా ధనికుల పిల్లల్లా చదవాలని, పేదోని పిల్లల కోరికలు తీరేలా ప్రభుత్వం డైట్, కాస్మెటిక్ చార్జీలను పెంచిందన్నారు.

మిగతా 2లో

## 16న లోక్ సభ ముందుకు జమిలి బిల్లు

### కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్

- ఒకే దేశం.. ఒకే ఎన్నికలు
- లక్ష్యంగా కేంద్రం అడుగులు
- బిల్లును ప్రవేశపెట్టనున్న న్యాయమంత్రి
- గతంలో కేంద్ర పాలిత ప్రాంతాల చట్టాల బిల్లు ప్రవేశపెట్టిన మంత్రి



02

## గ్రూపు -2 పరీక్షలకు సర్వం సిద్ధం

రాష్ట్ర వ్యాప్తంగా 1,368 పరీక్షా కేంద్రాలు

వివరాలు 3లో

## అద్వానీకి అస్వస్థత

- అపోలోకు తరలించిన కుటుంబం



వివరాలు 3లో

## రూ.5 వేల కోట్లతో యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాల నిర్మాణం



**ఖమ్మం, మహా :** మహా.పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు తోడ్పడే విధంగా ఇందిరమ్మ ప్రభుత్వం కామన్ డైట్ కార్యక్రమాన్ని అమలు చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం మంత్రి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండలం, మహ్మదాపురం లోని గిరిజన గురుకుల బాలుర పాఠశాల, కళాశాలలో కామన్ డైట్ మెనూ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేదోని పిల్లలు కూడా ధనికుల పిల్లల్లా చదవాలని, పేదోని పిల్లల కోరికలు తీరేలా ప్రభుత్వం డైట్, కాస్మెటిక్ చార్జీలను పెంచిందన్నారు. ప్రభుత్వానికి అదనంగా సుమారు 500 కోట్ల భారం పడుతున్నప్పటికి, దీనిని భారంగా కాక, బాధ్యతగా చేశామని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలే కాక ఇవ్వని వాటిని కూడా అమలు చేస్తున్నామన్నారు. గడిచిన పది సంవత్సరాల్లో గత ప్రభుత్వం పేదవారి పిల్లలను పట్టించుకోలేదని, ఇందిరమ్మ రాజ్యంలో హాస్టల్ విద్యార్థులకు డైట్ చార్జీలు నలభై శాతం కాస్మొటిక్ చార్జీలు 250 శాతానికి పెంచామని అన్నారు. డైట్ చార్జీలను 3 నుంచి 7వ తరగతి విద్యార్థులకు 950 నుంచి1330 రూపాయలకు, 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు 1100నుంచి 1540రూపాయలకు, ఇంటర్ నుంచి పీజీ విద్యార్థులకు 1500నుంచి 2100 రూపాయలకు ప్రజా ప్రభుత్వం పెంచిందని, అదేవిధంగా కాస్మోటిక్ చార్జీలను బాలికలకు 7వ తరగతి వరకు 55 నుంచి 175 రూపాయల వరకు, 11 సంవత్సరాల వయస్సు పై గల బాలికలకు 75 నుంచి 275 రూపాయలకు, బాలురు 7వ తరగతి వరకు 62 నుంచి 150 రూపాయల వరకు, 11 సంవత్సరాల వయస్సు పై గల బాలురు 62 నుంచి 200 రూపాయలకు పెంచినట్లు మంత్రి తెలిపారు.

ప్రతి నియోజకవర్గంలో 150 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మాణం చేస్తున్నట్లు, అన్ని సదుపాయాలు ఇంటర్నేషనల్ స్థాయిలో ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన అన్నారు. 52 నుంచి 54 ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణాలకు ఈ సంవత్సరం బడ్జెట్ లోనే నిధులు కేటాయించుకున్నామని, త్వరలోనే నిర్మాణాలు చేపడతామని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో కొన్ని చేసాం, ఇంకా కొన్ని చేయాల్సి ఉందని, గత ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసం వల్ల ఇబ్బందులు కలిగాయని, అన్ని చక్క దిద్దుకొని, ఇచ్చిన ప్రతి మాటను నెరవేరుస్తామన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళల ప్రజా ప్రభుత్వం ముందుకు వెళుతుందని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో విద్య, వైద్యం కి పెద్దపీట వేశామని మంత్రి తెలిపారు. ప్రయివేటుకు దీటుగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యం అందిస్తున్నామని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా పేదవారికి 10 లక్షల ఉచిత వైద్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న గత ప్రభుత్వం వది లేసిన ప్రాజెక్టు లను పూర్తి చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం డైట్, కాస్మెటిక్ చార్జీల పెంపుతో పాటు, కిచెన్ మేనేజ్మెంట్ పై దృష్టి పెట్టిందన్నారు. దశల వారిగా 3 నెలలు సిబ్బందికి కిచెన్, స్టోరేజ్ నిర్వహణపై శిక్షణ ఇస్తామన్నారు. తల్లి దండ్రులు సంతృప్తి గా వుండేలా, పిల్లలు బాగుగా వుండేలా కృషి చేస్తామని అదనపు కలెక్టర్ అన్నారు. ఈసందర్భంగా మంత్రి పిల్లతోకలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ జాయింట్ సెక్రటరీ శ్రీనివాస రెడ్డి, సిఇ శంకర్, డిప్యూటీ డైరెక్టర్ విజయలక్ష్మి, ఇఇ తానాజీ, తహసీల్దార్ రామకృష్ణ, పాఠశాల ప్రిన్సిపాల్, అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.


# గురుకులాల ప్రక్షాళనకు ప్రభుత్వం సిద్ధం

**హైదరాబాద్, మహా :** గురుకులాల ప్రక్షాళన కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పదేళ్లుగా బీఆర్ఎస్ సర్కారు డైట్ ఛార్జీలు పెంచలేదని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక గురుకులాల డైట్ ఛార్జీలు పెంచామని పేర్కొన్నారు. 40 శాతం డైట్ ఛార్జీలు, 200 శాతం కాస్మోటిక్ ఛార్జీలు పెంచడం చరిత్ర అని సీఎం అన్నారు. రంగారెడ్డి జిల్లా చిలుకూరులో గురుకుల పాఠశాలను సీఎం రేవంత్ రెడ్డి సందర్శించారు. అనంతరం గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో కామన్ డైట్ను ప్రారంభించారు. 'ఇటీవలే గురుకులాల డైట్ ఛార్జీలు పెంచాం. గురుకులాల బాట కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాం. ప్రైవేటు స్కూళ్ల విద్యార్థులు గురుకులాల విద్యార్థుల కంటే ఎక్కువనే భావన ఉంది. గురుకులాలు అంటే బహుముఖ ప్రతిభకు కేంద్రాలు అనే గుర్తింపు తీసుకురావాలి. గురుకులాల వ్యవస్థను పీవీ నరసింహా రావు హయాంలో తీసుకొచ్చారు. టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం ఒకప్పటి గురుకుల విద్యార్థే. మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి కూడా గురుకులాల విద్యార్థే. గురుకులాల విద్యార్థులు ఎందరో ఉన్నత స్థాయికి వెళ్లారు.' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రైవేట్ స్కూళ్లు వచ్చాక కొంతవరకు గురుకులాల ప్రభావం తగ్గిందని సీఎం అన్నారు.

**నాణ్యమైన ఆహారం అందిస్తాం**

ప్రభుత్వ పాఠశాలల కంటే ప్రైవేట్ పాఠశాలల్లో ఎక్కువ మంది చదువుతున్నారని సీఎం తెలిపారు. డైట్ ఛార్జీలు పెంచి విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నామన్నారు. విద్యార్థులపై పెడుతున్న పెట్టుబడి ఖర్చు కాదని, భవిష్యత్తులో పునర్నిర్మాణం కోసం పెట్టే ఖర్చు అని సీఎం రేవంత్ పేర్కొన్నారు. గురుకులాల్లో మార్పులు తీసుకు వస్తున్నామని, ఇక్కడి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని సీఎం తెలిపారు.





### స్కిల్ వర్సిటీ దేశానికే ఆదర్శం

75 ఐటీఐలను ఏటీసీలుగా అప్రేడ్ చేశామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఐటీఐల్లో చేరితే కచ్చితంగా ఉద్యోగం వస్తుందని అవగాహన కల్పించాలని సీఎం ఆదేశించారు. రంగారెడ్డి జిల్లాలోనే యంగ్ ఇండియా స్కిల్స్ వర్సిటీ ఉందని గుర్తు చేశారు. స్కిల్స్ వర్సిటీ దేశానికే ఆదర్శమని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు. చిన్నారులతో సీఎం రేవంత్ రెడ్డి కాసేపు ముచ్చటించి, మధ్యాహ్నా భోజనం వారితో కలిసి చేశారు.

# మాట్లాడాలని ఉన్నా.. మాట్లాడలేకపోతున్నా

**హైదరాబాద్, మహా :** పాన్ ఇండియా స్టార్ అల్లు అర్జున్ శనివారం విడుదలయ్యారు. 'పుష్ప 2: ది రూల్' ప్రీమియర్ షోలో రేవతి అనే మహిళ మరణించిన కేసులో శుక్రవారం హైదరాబాద్ పోలీసులు ఆయనను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. శనివారం ఉదయం 6:45 గంటలకు చంచల్ గూడ జైలు నుంచి ఆయన విడుదల అయ్యారు. బెయిల్ ఆర్డర్ కాపీ పరిశీలన అనంతరం జైలు వెనుక గేటు నుంచి అధికారులు పంపించారు. మధ్యంతర బెయిల్పై అల్లు అర్జున్ విడుదలయ్యారు. 4 వారాల మధ్యంతర బెయిల్ను తెలంగాణ హైకోర్టు మంజూరు చేసింది. రూ.50 వేల వ్యక్తిగత పూచీకత్తుతో బెయిల్ మంజూరు చేసింది.

**చట్టాన్ని గౌరవిస్తా...**

జైలు నుంచి గీతా ఆర్ట్స్ ఆఫీస్కు అల్లు అర్జున్ వెళ్లారు. అనంతరం గీతా ఆర్ట్స్ ఆఫీస్ నుంచి ఆయన నివాసానికి చేరుకున్నారు.. ఈ సందర్భంగా మీడియాతో అల్లు అర్జున్ మాట్లాడారు. తాను చట్టాన్ని గౌరవిస్తానని అల్లు అర్జున్ వ్యాఖ్యానించారు. కోర్టులో కేసు ఉంది.. ఇప్పుడు తాను ఏం మాట్లాడలేనని తెలిపారు. తనకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఆ రోజు జరిగిన ఘటన యాదృచ్ఛికమని అన్నారు. తాను బాగున్నా.. ఆందోళన చెందవద్దని చెప్పారు. బాధిత రేవతి కుటుంబానికి ఆయన క్షమాపణలు చెప్పారు. వాళ్లకు ఎప్పటికీ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. బాధిత కుటుంబం బాధ పూడ్చలేనిదని చెప్పారు. సంధ్య థియేటర్ ఘటన దురదృష్టకరమని తెలిపారు.

**త్వరలో కలుస్తా**

20 ఏళ్లుగా అదే థియేటర్కు వెళ్తున్నానని.. 30 సార్లు అక్కడ మూవీస్ చూశానన్నారు. కానీ ఎప్పుడూ ఇలాంటిది జరగలేదన్నారు. ట్రీట్మెంట్ పొందుతున్న రేవతి కుమారుడ్ని త్వరలో వెళ్లి పరామర్శిస్తానని పేర్కొన్నారు. ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానన్నారు. దేశవ్యాప్తంగా తనకు సపోర్ట్ చేసిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్ అన్నారు అల్లు అర్జున్. మీడియాతో పాటు అభిమానులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కేసు విషయంలో ఎన్నో మాట్లాడాలని ఉన్నా , కోర్టు ఆదేశాల మేరకు మాట్లాడ లేకపోతున్నానన్నారు. మరోవైపు జైలు నుంచి ఇంటికి చేరుకున్న అల్లు అర్జున్కు ప్రముఖుల నుంచి పరామర్శలు వెల్లువెత్తుతున్నాయి. నందమూరి బాలకృష్ణ స్వయంగా అల్లు అరవింద్కు ఫోన్ చేసి అల్లు అర్జున్తో మాట్లాడి పరామర్శించారు. ఈ మేరకు కేసు వివరాలు అడిగి తెలుసుకున్నారు.

**4 వారాల మధ్యంతర బెయిల్..**

మధ్యంతర బెయిల్పై అల్లు అర్జున్ శనివారం విడుదలయ్యారు. 4 వారాల మధ్యంతర బెయిల్ను తెలంగాణ హైకోర్టు మంజూరు చేసింది. రూ.50 వేల వ్యక్తిగత పూచీకత్తుతో అల్లు అర్జున్కు బెయిల్ మంజూరు చేసింది. మధ్యంతర బెయిల్ వచ్చినా రాత్రంతా జైలులోనే అల్లు అర్జున్ ఉన్నారు. బెయిల్ ప్రక్రియ ఆలస్యం కావడంతో శనివారం ఉదయం విడుదల చేశారు. అల్లు అర్జున్తో పాటు సంధ్యాథియేటర్ యాజమాన్యాన్ని కూడా విడుదల చేశారు.

**జైలు అధికారులు ఏమన్నారంటే..**

అల్లు అర్జున్ను ఉదయం 6.45 గంటలకు విడుదల చేశామని జైలు అధికారులు తెలిపారు. భద్రతా కారణాల దృష్ట్యా అల్లు అర్జున్ను వెనుక గేటు నుంచి పంపించామని చెప్పారు. అల్లు అర్జున్తో పాటు మరో ఇద్దరు నిందితులను విడుదల చేశామని అన్నారు. సంధ్యా థియేటర్ యజమానిని విడుదల చేశామని జైలు అధికారులు వెల్లడించారు. అల్లు అర్జున్ బెయిల్ పేపర్లు అందడానికి ఆలస్యమైందని జైలు అధికారులు తెలిపారు. రాత్రి 10 గంటల తర్వాత బెయిల్ పేపర్లు అందాయని జైలు అధికారులు తెలిపారు. చంచల్గూడ జైలు నుంచి గీతా ఆర్ట్స్ కార్యాలయానికి అల్లు అర్జున్ చేరుకున్నారు.

**అల్లు అర్జున్ను పరామర్శించిన ప్రముఖులు**

'పుష్ప' దర్శక నిర్మాతలతో పాటు హీరోలు విజయ్ దేవరకొండ, ఆనంద్ దేవరకొండ, రానా, నాగచైతన్య, సుధీర్ బాబు, దర్శకులు రాఘవేంద్రరావు, కొరటాల శివ, వంశి పైడిపల్లి, బి.గోపాల్, ఆర్. నారాయణమూర్తి, నిర్మాతలు సురేశ్ బాబు, దిల్ రాజు, బీవీఎస్ఎన్ ప్రసాద్, సంగీత దర్శకుడు తమన్ సహా పలువురు సన్నిహితులు, మాజీ మంత్రులు గంటా శ్రీనివాసరావు, అవంతి శ్రీనివాస్లు అల్లు అర్జున్ను కలిసి మద్దతు ప్రకటించారు. కాసేపు అల్లు అరవింద్, అల్లు అర్జున్లతో మాట్లాడి ధైర్యం చెప్పారు.



### చిరంజీవి సతీమణి భావోద్వేగం

ముఖ్యంగా చిరంజీవి సతీమణి సురేఖ అల్లుఅర్జున్ నివాసానికి చేరుకోగానే సోదరుడు అల్లు అరవింద్ దగ్గరుండి బన్నీ వద్దకు తీసుకెళ్లారు. తనను హత్తుకొని సురేఖ ఒకింత భావోద్వేగానికి గురికావడంతో అల్లు అర్జున్ కళ్లు చెమ్మగిల్లాయి. ఇలా సినీ, రాజకీయ ప్రముఖులు, సన్నిహితులతో అల్లు అర్జున్ నివాసం వద్ద సందడి నెలకొంది. మరోవైపు అభిమానులు ఎవరూ అర్జున్ నివాసానికి రాకుండా పోలీసులు మూడు వైపుల బారికేడ్లు ఏర్పాటు చేసి భారీ బందోబస్తు నిర్వహించారు.

## 16న లోక్ సభ ముందుకు జమిలి బిల్లు



**మహా :** 'ఒకే దేశం ఒకే ఎన్నికలు' బిల్లు ఈ నెల 16న లోక్సభ ముందుకు రానుంది. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్రామ్ మేఘ్వాల్ ఈ బిల్లును లోక్సభలో ప్రవేశపెట్టనున్నారు. 129వ రాజ్యాంగ సవరణ బిల్లు కింద జమిలి ఎన్నికల బిల్లు ప్రవేశపెడుతున్నారు. దీంతోపాటు కేంద్రపాలిత ప్రాంతాల చట్టాల బిల్లు, 2024ను కూడామేఘ్వాల్ ప్రవేశపెట్టనున్నారు. లోక్సభ, రాష్ట్ర అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించే రాజ్యాంగ సవరణ బిల్లుకు ఈ నెల 12న కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. దీంతో పాటు మూడు కేంద్రపాలిత ప్రాంతాలను అసెంబ్లీలతో అనుసంధానించేందుకు ఉద్దేశించిన రాజ్యాంగ సవరణ బిల్లు సహా రెండు ముసాయిదా చట్టాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. దీంతో జమిలి ఎన్నికల అమలులో ఓ కీలక ముందడుగు పడినట్లు అయింది. అయితే, కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం లోక్సభ, అసెంబ్లీల ఏకకాల ఎన్నికలపై మాత్రమే కేంద్రం దృష్టి సారించింది. స్థానిక సంస్థలు ఎన్నికలకు సంబంధిచి ప్రస్తుతానికి దూరంగా ఉండాలని కేబినెట్ నిర్ణయించింది.

## అల్లు అర్జున్ పై మాకేం కోపం?

**హైదరాబాద్, మహా :** సినిమాను, కళలను ప్రోత్సహించే ఆలోచనతో తమ ప్రభుత్వం ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. సినిమా వాళ్లు, అల్లు అర్జున్పై తమ ప్రభుత్వానికి ఎందుకు కోపం ఉంటుందని అన్నారు. కోపం ఉంటే దిల్ రాజును తాము ఎందుకు చైర్మన్ చేస్తామని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అధికారంతో పాటు విచక్షణ కోల్పోయిందని ధ్వజమెత్తారు. అందుకే ప్రతీ విషయాన్ని రాజకీయం చేస్తుందని ఆగ్రహించారు. బీఆర్ఎస్ నేతలకు చట్టం పట్ల అవగాహన ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సంధ్యా థియేటర్ వద్ద తొక్కిసలాటలో మహిళ చనిపోయినప్పుడు మాట్లాడని మాజీ మంత్రి కేటీఆర్కు ఇప్పుడు మాట్లాడే అర్హత లేదని అన్నారు. సిరిసిల్లలో చేనేత కార్మికులు చనిపోయినప్పుడు కేటీఆర్పై మర్డర్ కేసులు పెట్టారా అని నిలదీశారు. అప్పుడు వారిపై కేసు పెడితే ఇప్పుడు తమ ప్రభుత్వంపై పెట్టవచ్చని అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ హాస్టళ్లను భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. ప్రభుత్వ హాస్టల్స్పై శాసన సభలో చర్చిద్దాం రావాలని సవాల్ విసిరారు. హాస్టళ్లను తాము నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. అధికారులు నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామనరు.బీఆర్ఎస్ పదేళ్ల పొరపాట్లను సరిచేయడానికి తమకు ఏడాది సమయం పట్టిందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## అల్లు అర్జున్ అరెస్ట్ బాధాకరం



**హైదరాబాద్, మహా :** టాలీవుడ్ నటుడు అల్లు అర్జున్ విడుదలపై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అల్లు అర్జున్ జైలు నుంచి విడుదల అవడంతో.. ఆయనకు న్యాయం జరిగిందన్నారు. అల్లు అర్జున్ను అరెస్టు చేయడం కొంత బాధ కలిగించిందన్నారు. అల్లు అర్జున్ ప్యాన్ ఇండియా హీరోనే కాదు ప్రపంచ హీరో అని దానం అన్నారు. ఆయన మాకు బంధువు కూడా అవుతారు. అల్లు అర్జున్ను అరెస్ట్ చేయడంతో విచారం వ్యక్తం చేశాను. మొత్తానికి బెయిల్ దొరకడం సంతోషకరం. అల్లు అర్జున్ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు గుర్తింపు తెచ్చారు. ఆయన సినిమాలను ప్రపంచ వ్యాప్తంగా ఆదరిస్తున్నట్లు మీడియా ద్వారా తెలిసింది. ఏదేమైనప్పటికీ అర్జున్ అరెస్ట్ కావడం దురదృష్టకరమైన సంఘటనగా నేను భావిస్తున్నానని దానం నాగేందర్ వ్యాఖ్యానించారు.

# మహిళ చనిపోతే అరెస్ట్ చేయవద్దా?

**హైదరాబాద్, మహా :** సినీ నటుడు అల్లు అర్జున్పై తమకు ఎలాంటి కక్ష లేదని, అయినా ఆయన కారణంగా ఓ మహిళ చనిపోతే అరెస్ట్ చేయవద్దా? అని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. చిత్ర పరిశ్రమ చెన్నై నుంచి హైదరాబాద్ రావడానికి కాంగ్రెస్ ముఖ్యమంత్రులే కారణమన్నారు. చిత్ర పరిశ్రమను ప్రోత్సహించడంతో పాటు అన్ని రకాలుగా ఆదుకుందన్నారు. తొక్కిసలాట కారణంగా ఓ మహిళ చనిపోతే చర్యలు తీసుకోవద్దా? కుమారుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు అయినా ప్రభుతక్వం స్పిందించకపోతే ఎలా అని అన్నారు. అనుకోకుండా ఈ దుర్ఘటన జరిగినప్పటికీ చట్టం తన పని తాను చేసుకుపోతుందన్నారు. చట్ట ప్రకారమే అల్లు అర్జున్పై కేసు పెట్టారని, అరెస్ట్ చేశారని, ఆ తర్వాత కోర్టు బెయిల్ (మధ్యంతర) కూడా ఇచ్చిందన్నారు. అల్లు అర్జున్ మామ మా పార్టీకి చెందిన నాయకుడే, సీఎం రేవంత్కి అల్లు అర్జున్ కుటుంబంతో బంధుత్వం కూడా ఉందని చెప్పారు. ఏ నటుడిపై కూడా కాంగ్రెస్ పార్టీకి కోపం లేదన్నారు. తమకు సినిమా వారి పట్ల ప్రేమే ఉందన్నారు. సినీ నటులపై ప్రేమ ఉంటే ఎందుకు టికెట్ ధరలు పెంచుకునేందుకు అనుమతిస్తారని ప్రశ్నించారు. సినిమా తారలపై కేసులు అన్నీ చట్టం పరిధిలోనివే అని పేర్కొన్నారు. అల్లు అర్జున్పై పెట్టిన కేసును కాంగ్రెస్ పార్టీకి ఆపాదించవద్దని కోరారు. దీనిని అధికార పార్టీకి ఆపాదించే ప్రయత్నం తెలంగాణ బీజేపీ నేతలు చేస్తున్నారని విమర్శించారు. బీజేపీ నేతల వ్యాఖ్యలను ఆయన ఖండించారు. బీఆర్ఎస్ నేతలు రౌండ్ టేబుల్ సమావేశం ఎందుకు పెడుతున్నారో సమాధానం చెప్పాలన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేసినందుకు బీఆర్ఎస్ కు నచ్చడం లేదా చెప్పాలన్నారు. పదేళ్లలో కేసీఆర్, కవిత, హరీష్, కేటీఆర్ తెలంగాణ విగ్రహం మీద ధ్యాస ఎందుకు లేదని నిలదీశారు. ఈ కార్ రేసింగ్ స్కాం లో నిధుల గోల్ మాల్ జరిగినట్లు అధికారులు గుర్తించారు, అందులో కేటీఆర్ పాత్ర ఉందని తేలితే తేలితే చట్ట ప్రకారం చర్యలు తప్పవన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు మేం అనుకూలం

**హైదరాబాద్, మహా:** ఎస్సీ వర్గీకరణ విషయమై సీఎం రేవంత్ రెడ్డి తాజాగా కీలక హామీ ఇచ్చారు. ఎస్సీ వర్గీకరణకు తాము అనుకూలంగా ఉన్నామన్నారు. అందుకు సంబంధించిన ప్రక్రియను త్వరలోనే చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. శనివారం హైదరాబాద్ లోని ఓ హోటల్ లో ఏర్పాటు చేసిన గ్లోబల్ మాదిగ డే 2024 కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... మాదిగలకు న్యాయం చేసే బాధ్యత తనేదనన్నారు. తెలంగాణ సమస్య మాదిరిగా ఎస్సీ వర్గీకరణ సమస్య కూడా జఠిలమైనదన్నారు. మాదిగల వాదనలో బలముందన్నారు. ఈ క్రమంలో వారికి న్యాయం చేయాలనే ఆలోచనతో ప్రభుత్వం ఉందన్నారు. తన రాజకీయ ప్రస్థానంలో కూడా మాదిగ సామాజిక వర్గం పాత్ర కీలమన్నారు. చేవెళ్ల డిక్లరేషన్ ద్వారా ఎస్సీ వర్గీకరణపై పార్టీ వైఖరిని జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వెల్లడించారని గుర్తుచేశారు. ఇటు సుప్రీంకోర్టు సానుకూల తీర్పు ఇవ్వడంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం కీలక పాత్ర పోషించిందన్నారు. పెండింగ్ లో ఉన్నటువంటి మాదిగ ఉపకులాల కేసులో బలమైన వాదనలను వినిపించేలా మంత్రి దామోదర రాజనర్సింహా నేతృత్వంలో న్యాయవాదులను నియమించినట్లు సీఎం తెలిపారు. మరో వారం రోజుల్లో ఎస్సీ వర్గీకరణకు సంబంధించి నియమించిన షమీమ్ అక్తర్ కమిషన్ నివేదికను ఇచ్చే అవకాశముందన్నారు. ఆ నివేదిక ఆధారంగా రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను చేపడుతామన్నారు. మాదిగ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని ఓయూ వీసీగా తొలిసారి నియమించి నియామకాల్లో మాదిగలకు ప్రాధాన్యం ఇచ్చామన్నారు. రాజకీయ, అధికార నియామకాల్లోనూ మాదిగలకు అత్యంత ప్రాధానమిస్తామంటూ సీఎం హామీ ఇచ్చారు.

## అల్లు అర్జున్ పై ప్రభుత్వానికి కక్ష లేదు




**నిర్మల్ , మహా :** అల్లు అర్జున్ అరెస్టుపై మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు చేశారు. అల్లు అర్జున్పై తమకేమి కక్ష లేదని, ఆయన అరెస్టు చట్ట ప్రకారమే జరిగిందని చెప్పారు. చట్టం ఎవరికీ చుట్టం కాదని స్పష్టం చేశారు. చిరంజీవి, అల్లు అర్జున్ మామ కూడా కాంగ్రెస్ పార్టీ సభ్యులేనని తెలిపారు. సీఎం రేవంత్రెడ్డితో బంధుత్వం కూడా ఉందని గుర్తుచేశారు. అయినా పోలీసులు చట్ట ప్రకారం వ్యవహారించారని అన్నారు. అత్యంత మారుమూలన ఉన్న కడెం మండలం గంగాపూర్ గ్రామానికి రూ. 22 కోట్ల నిధులతో వంతెన నిర్మాణానికి మంత్రి సీతక్క ఇవాళ(శనివారం) శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జు పటేల్, ఎమ్మెల్సీ దండే విఠల్ పాల్గొన్నారు. గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందినట్లు అని అన్నారు. గత ఎన్నికల్లో ఎమ్మెల్యే హామీ మేరకు వంతెన నిర్మాణం చేయబోతున్నామని చెప్పారు. పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ నేతలు గ్రామాలను పట్టించుకోలేదని ధ్వజమెత్తారు.

# పోలీసులపై కోర్టు ధిక్కరణ కేసు వేస్తాం

## ఉద్దేశపూర్వకంగానే రాత్రంతా జైల్లో ఉంచారు

### అల్లు అర్జున్ లాయర్ అశోక్ రెడ్డి





**హైదరాబాద్, మహా :** పోలీసులపైన కోర్టు ధిక్కరణ కేసు వేస్తామని అల్లు అర్జున్ న్యాయవాది అశోక్ రెడ్డి ప్రకటించారు అల్లు అర్జున్ ను తక్షణమే విడుదల చేయాలని కోర్టు ఆదేశించిందని, అయినా రాత్రంతా ఉద్దేశపూర్వకంగానే జైల్లో ఉంచారని ఆరోపించారు. బెయిల్ వచ్చినా విడుదల ఆలస్యం చేయడం కోర్టు ధిక్కరణే అని అన్నారు. ఈ వ్యవహారంలో పోలీసులపైన కోర్టు ధిక్కరణ కేసు వేస్తామని లాయర్ అశోక్ రెడ్డి చెప్పారు. అల్లు అర్జున్ విడుదలపై హైకోర్టు ఇచ్చిన బెయిల్ ఆర్డర్ ను చంచల్ గూడ జైలు సూపరింటెండెంట్ సరిగా ఇంప్లిమెంట్ చేయలేదు కాబట్టి, కచ్చితంగా దీనిపై న్యాయపరమైన పోరాటం చేస్తామన్నారు. అర్నబ్ గోస్వామి వర్సెస్ స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర ఇచ్చిన జడ్జిమెంట్ లో ఒక్కరోజు కూడా అర్ణబ్ గోస్వామి జైల్లో లేడు, వెంటనే విడుదల కావడం జరిగింది. కానీ, అల్లు అర్జున్ విషయంలో మాత్రం కోర్టు చెప్పినప్పటికీ జైలు అధికారులు తాత్సారం చేశారని, ఉద్దేశపూర్వకంగానే ఆలస్యం చేశారని, దీన్ని కచ్చితంగా కోర్టు ధిక్కరణ కింద పిటిషన్ దాఖలు చేసి న్యాయ పోరాటం చేస్తామని లాయర్ అశోర్ రెడ్డి చెప్పారు.

**నిబంధనల మేరకే నడుచుకున్నాం : జైలు సూపరింటెండెంట్**

ఇదిలా ఉండగా చంచల్ గూడ జైలు సూపరింటెండెంట్ శివకుమార్ వెర్షన్ మరోలా ఉంది. లీగల్ ప్రాసెస్ కు సంబంధించి హైకోర్టు బెయిల్ ఆర్డర్ కాపీ మాకు సకాలంలో అందలేదన్నారు. మరోవైపు జైలుకు సంబంధించి కొంత ప్రాసెస్ ఉంటుందని, దాని ప్రకారమే తాము నడుచుకోవాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. తొలుత ఆన్ లైన్ లో పెట్టిన కాపీని తీసుకొచ్చారు, ఆ తర్వాత మ్యానువల్ గా కూడా ఒక కాపీని తీసుకొచ్చారు. అయితే, అందులో కొన్ని తప్పులు ఉండటంతో కాపీని తిరిగి పంపించామన్నారు. ఈ తెల్లవారు జామున ఆర్డర్ కాపీస్ తమకు అందాయని, ఆ వెంటనే అల్లు అర్జున్ విడుదల అయ్యాడని జైలు సూపరింటెండెంట్ వెల్లడించారు. ఈ పరిస్థితుల్లో అల్లు అర్జున్ లాయర్ కోర్టు ధిక్కరణ పిటిషన్ వేస్తే.. కోర్టు ఎలా రెస్పాండ్ అవుతుంది అనేది హాట్ టాపిక్ గా మారింది. సాధారణంగా ఒక ఖైదీని విడుదల చేయాలంటే ప్రొసీడింగ్స్ ఫాలో కావాల్సిన అవసరం ఉంటుంది. విడుదల చేయాలని కోర్టు ఆదేశాలు ఇచ్చినప్పటికీ.. ప్రాసెస్ ప్రకారమే వెళ్లాల్సి ఉంటుందని జైలు అధికారులు తెలిపారు.

## ఎమర్జెన్సీతో దేశాన్ని జైలుగా మార్చిన కాంగ్రెస్

**న్యూఢిల్లీ, మహా :** దేశ ప్రగతికి భారత రాజ్యాంగం కారణమని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అన్నారు. ఇంతకాలం ప్రజాస్వామ్య విలువలను నిలబెట్టినందుకు కోట్లాది మంది భారతీయులకు మోడీ ధన్యవాదాలు తెలిపారు. రాజ్యాంగ నిర్మాతలు ప్రజాస్వామ్యాన్ని 1950లో పుట్టిన భావనగా చూడలేదని మోడీ తెలిపారు. వేల సంవత్సరాల పాటు భారత దేశ గొప్ప వారసత్వం నుండి వారు ప్రేరణ పొందారని తెలిపారు. బాబాసాహెబ్ అంబేద్కర్ భారతదేశానికి ప్రజాస్వామ్యం అప్పటివరకూ తెలియదన్నారని, కానీ భారతదేశానికి ప్రజాస్వామ్య సంప్రదాయాలు చాలా కాలంగా తెలుసని మోడీ వ్యాఖ్యానించారు. రాజ్యాంగ చట్రం భారతదేశానికి పరాయిది కాదన్న తొలి రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ వ్యాఖ్యల్ని గుర్తుచేశారు. లోక్‌సభలో రాజ్యాంగంపై జరిగిన చర్చకు ప్రధాని నరేంద్ర మోడీ చివర్లో సమాధానం ఇచ్చారు. రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఇది భారతదేశానికి గర్వకారణమని ప్రధాని మోదీ తెలిపారు. రాజ్యాంగ వారసత్వంపై చర్చకు సహకరించిన ఎంపీలు, స్పీకర్లకు మోదీ కృతజ్ఞతలు తెలిపారు. రాజ్యాంగ అసెంబ్లీలో 15 మంది చురుకైన మహిళా సభ్యులు ఉన్నారని, వారు రాజ్యాంగాన్ని రూపొందించడంలో గణనీయంగా సహకరించారని ప్రధాని మోదీ గుర్తుచేసుకున్నారు. భారతదేశం తన ప్రజాస్వామ్య ప్రయాణం ప్రారంభంలోనే మహిళలకు ఓటు హక్కును కల్పించడం గర్వించదగ్గ విషయం అన్నారు. లింగ సమానత్వానికి దేశం యొక్క నిబద్ధతను గుర్తు చేసిన ప్రధాని మోదీ భారతదేశం మహిళల నేతృత్వంలోని అభివృద్ధి నమూనాను అనుసరిస్తోందన్నారు. రాష్ట్రపతి ముర్ము ఎన్నికను దీనికి ఉదాహరణగా చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు పూర్తయ్యే నాటికి దేశం అభివృద్ధి చెందిన దేశ హోదాను సాధిస్తుందని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. ఇందులో భాగస్వాములయ్యేలా దేశ ప్రజలకు తగిన స్ఫూర్తి అందించామన్నారు. భారతదేశ వ్యవస్థాపక నాయకుల వైవిధ్యాన్ని ప్రతిబింబిస్తూ, వివిధ భౌగోళిక ప్రాంతాల నుండి రాజ్యాంగ సభ సభ్యులు వచ్చారని, భిన్నత్వంలో దేశం యొక్క ఏకత్వానికి ప్రతీకగా దీన్ని మోదీ పేర్కొన్నారు. భారత దేశ ఐక్యతకు అడ్డంకిగా ఉన్న ఆర్టికల్ 370ని రద్దు చేశామన్నారు. ప్రస్తుతం జమిలి ఎన్నికలను కూడా దేశ ఐక్యతా ప్రయత్నాల్లో భాగంగానే చూస్తున్నామన్నారు. ఎమర్జెన్సీతో కాంగ్రెస్ పార్టీ దేశాన్ని జైలుగా మార్చేసిందని ప్రధాని మోదీ ఆరోపించారు. 75 ఏళ్ల స్వాతంత్ర భారతంలో 55 ఏళ్లు దేశాన్ని ఒకే కుటుంబం పాలించిందని ప్రధాని మోదీ ఆరోపించారు. వారి నీచ రాజకీయాల గురించి దేశానికి తెలియాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యాంగాన్ని దెబ్బతీసేందుకు కాంగ్రెస్ కుటుంబం ఏ రాయిని వదిలి పెట్టలేదని ఆయన అన్నారు. ఆచార్య కృపలానీ, జయప్రకాష్ నారాయణ వంటి నేతల సలహాల్ని కూడా నెహ్రూ పట్టించుకోలేదన్నారు.

## గ్రూపు -2 పరీక్షలకు సర్వం సిద్ధం

**మహా:** తెలంగాణలో గ్రూపు 2 పరీక్షలకు సర్వం సిద్ధమైంది. టీజీపీఎస్సీ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 1,368 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ పరీక్షలను ఓఎంఆర్ పద్ధతిలో నిర్వహించనున్నారు. ఈసారి గ్రూప్ 2 ఫలితాలను వేగంగా ఇస్తాం అని టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం తెలిపారు. ఇదే సమయంలో పరీక్షలకు వచ్చే అభ్యర్థులకు కీలక సూచనలు చేసారు. ఏర్పాట్లు పూర్తి ఆదివారం, సోమవారం జరగనున్న గ్రూప్ 2 పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని టీజీపీఎస్సీ ఛైర్మన్ వెంకటేశం వెల్లడించారు. పది రోజులుగా అన్ని అంశాలను సమీక్షించామని తెలిపారు. పరీక్షలు సీసీ కెమెరాల పర్యవేక్షణలో జరుగుతాయని, నమ్మకముంచి పరీక్షలు రాయాలని కోరారు. అభ్యర్థులు ఎలాంటి అపోహలు, అనుమానాలు పెట్టుకోవద్దు అని చెప్పారు. మెరిట్ ఉంటే మిమ్మల్ని ఎవరూ ఆపలేరు అని అన్నారు. 5.51 లక్షల మందికి పైగా విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని తెలిపారు.

## మహిళ అభ్యర్థులకు మంగళసూత్రం గాజులకు పర్మిషన్

### నిమిషం ఆలస్యమైన ఇంటికే

**హైదరాబాద్, మహా :** గ్రూప్ 2 పరీక్ష నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. 783 పోస్టుల భర్తీకి గ్రూప్ 2 నోటిఫికేషన్ ను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఇవ్వగా.. 5,51, 847 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 58 రిజీయన్ కేంద్రాల్లో 1368 పరీక్షా కేంద్రాలను ఎగ్జామ్ నిర్వహణ కోసం ఏర్పాటు చేశారు. డిసెంబర్ 15, 16 తేదీల్లో రెండు రోజుల పాటు, నాలుగు పేపర్ల ఎగ్జామ్ జరగనుంది. డిసెంబర్ 9 నుంచే ఆన్ లైన్ లో హాల్ టికెట్లు అభ్యర్థులకు అందుబాటులో ఉంచారు. మొదటిరోజు పరీక్ష ఆదివారం పేపర్ 1 ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు.. పేపర్ 2 మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు జరుగుతుంది. రెండో రోజు పరీక్ష డిసెంబర్ 16 సోమవారం పేపర్ 3 ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, పేపర్ 4 మధ్యా హ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు జరుగుతుంది. **ఒక్కో పేపర్ లో 150 ఆబ్జెక్టివ్ ప్రశ్నలు ఉంటాయి.** సమాధానం రాసేందుకు అభ్యర్థులకు ఓఎంఆర్ షీట్‌ను అందజేస్తారు. గ్రూప్ 2 పరీక్ష నిర్వహణకు 49,843 మంది విద్యాసంస్థల సిబ్బందిని కేటాయించారు. వీరితో పాటు జిల్లా కలెక్టర్ కార్యాలయ సిబ్బంది 1,719 మంది పాల్గొననున్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రూప్ 2 పరీక్షకు భారీ బందోబస్తును ఏర్పాటు చేయనున్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ ను అమలు చేయనున్నారు. పరీక్ష నిర్వహణకు 6,865 మంది పోలీసులతో భద్రత కల్పించనున్నారు. సీసీ కెమెరాలతో నిఘాలో పరీక్షలు జరుగుతాయి.

**అభ్యర్థులు గుర్తు పెట్టు కోవాల్సిన నిబంధనలు**

ప్రతి పేపర్ పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే ఎగ్జామ్ సెంటర్ గేట్లు మూసివేస్తారు. ఉద యం 9.30, మధ్యాహ్నం 2.30 కి గేట్లు మూసివేత ఉదయం 8.30 నుంచి, మధ్యాహ్నం 1.30 నుంచి పరీక్ష కేంద్రంలోకి అభ్యర్థు లను అనుమతి ఇస్తారు. పరీక్ష హాల్ లోకి బ్లూ ఆర్ బ్లాక్ బాల్ పాయింట్ పెన్, పాస్ పోటో అంటించిన హాల్ టికెట్ తో పాటు ఏదైన ప్రభుత్వ ఫోటో ఐడెంటింటి కార్డు తీసుకొని రావాలి. ఎలక్ట్రానిక్ వస్తువులు, పేపర్లు, అదనపు స్టేషనరీని అనుమతించరు. మహిళా అభ్యర్థులకు మంగళ సూత్రం, గాజులు వంటివి మాత్రమే అనుమతిస్తారు. ఇతర ఆభరణాలను కూడా అనుమతించరు. షూస్ ధరించిన వారిని పరీక్ష కేంద్రంలోకి అనుమతించరు.

## కుల రాజకీయాలపై నితిన్ గడ్కరీ సంచలన వ్యాఖ్యలు

**మహా:** కుల రాజకీయాలపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. టైమ్స్ నెట్ వర్క్ ఇండియా ఎకనామిక్స్ కాంక్లేవ్‌లో కుల రాజకీయాల అంశంపై అడిగిన ప్రశ్నకు ఆయన స్పందిస్తూ.. కులం పేరుతో ఎన్నికల్లో గెలిచే నాయకులు తమ వర్గానికి ఏమీ చేయరని అన్నారు. అంతే కాకుండా తమ కుటుంబ సభ్యులకే ఎన్నికల్లో పోటీ చేసేందుకు టికెట్లు అడుగుతారని చెప్పారు. వెనుకబాటుతనం రాజకీయ ప్రయోజనంగా మారిందన్నారు. చేసిన పనిని చూపించడానికి లేనివారే కులం పేరుతో ఎన్నికల్లో గెలవాలని ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఎన్నికల్లో కులం పేరుతో గెలిచిన వారు ఎవరైనా తమ సామాజిక వర్గం సంక్షేమానికి కృషి చేశారా? అలా చేసినట్లు ఒక్క ఉదాహరణ చెప్పండి అని అడిగారు. పేద ప్రజలు, యువత, రైతులు, మహిళల సంక్షేమం కోసం రాజకీయ పార్టీలు కృషి చేయాలని హితవు పలికారు. ఎన్నికల ప్రచార సమయాల్లో తాను ఎప్పుడూ కులం గురించి ప్రస్తావించలేదని గడ్కరీ స్పష్టం చేశారు. రాజకీయాలు తన వృత్తి కాదని, ఇది సామాజిక ఆర్థిక సంస్కరణలకు సాధనమని అన్నారు. సామాజిక సేవ బాగా చేయడం చేయడం ద్వారానే ప్రజల మనసులను గెలుచుకోగలమని తన విశ్వాసమని పేర్కొన్నారు.

## 98 శాతం కులగణన పూర్తి

**హైదరాబాద్, మహా:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన 98 శాతం పూర్తయిందని, మిగతాది త్వరలోనే పూర్తవుతుందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కులగణనతో స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని వర్గాలకు ప్రాధాన్యమిస్తామంటూ ఆయన పేర్కొన్నారు. శనివారం కోకాపేటలో దొడ్డి కొమురయ్య కురుమ భవన్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... కురుమ భవన్ ను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. కురుమ సోదరులు నమ్మకానికి మారుపేరన్నారు. అలాంటి సామాజిక వర్గం నుంచి వచ్చిన పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య అని, సాయుధ రైతాంగ పోరాటంలో ముందుండి నడిపించారని కొనియాడారు. ఆయన పేరుతో దొడ్డి కొమురయ్య భవన్ ను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. కురుమ సోదరులు చదువుకునేందుకు కావాల్సినటువంటి సౌకర్యాలను కల్పిస్తామంటూ సీఎం హామీ ఇచ్చారు. విద్యార్థులకు తమ ప్రభుత్వం నాణ్యమైన విద్యనందిస్తున్నదన్నారు. అందులో భాగంగానే ప్రభుత్వ హాస్టల్స్ లో డైట్, కాస్మోటిక్ ఛార్జీలను పెంచిందన్నారు. కానీ, గత ప్రభుత్వానికి డైట్ ఛార్జీలు పెంచేందుకు మనసు రాలేదన్నారు. కులగణన మెగా హెల్త్ చెకప్ లాంటిదని, కులగణన పూర్తి కాగానే కురుమలకు వారి జనాభా ప్రాతిపదికన దక్కాల్సిన వాటా దక్కి తీరుతుందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కురుమ, యాదవ సోదరులకు ప్రాధాన్యమిచ్చి టికెట్లు కేటాయించిందన్నారు. సచివాలయంలో జమీందార్ల తెలంగాణ తల్లి కాదు.. బహుజనుల తెలంగాణ తల్లిని ప్రతిష్టించుకున్నామన్నారు.

## బీజేపీని ద్రోణుడితో పోల్చిన రాహుల్



**న్యూఢిల్లీ, మహా :** పార్లమెంట్ లో రాజ్యాంగంపై జరుగుతున్న చర్చలో భాగంగ ఇవాళ లోక్ సభలో విపక్ష రాహుల్ గాంధీ మాట్లాడారు. గతంలో తన రెండు ప్రసంగాల్లో అభయ ముద్ర గురించి మాట్లాడినట్లు రాహుల్ గాంధీ గుర్తుచేశారు. అంతా మన రాజ్యాంగాన్ని సుదీర్ఘంగా ఉందని మెచ్చుకుంటుంటారన్నారు. ఒకే సిద్ధాంతంపై ఆధారపడి దీన్ని రూపొందించారు. రాజ్యాంగం తెరిస్తే అంబేద్కర్, నెహ్రూ, గాంధీ ఆలోచనలు కనిపిస్తాయన్నారు. ఇవన్నీ శివుడు, గురునానక్, కబీర్, మహావీరుడి నుంచే వచ్చాయన్నారు. ఇది ఆధునిక భారత రాజ్యాంగ పత్రం అన్నారు. ఆరెస్సెస్ అధినేత రాజ్యాంగం గురించి చెప్పిన మాటలతోనే తాను ప్రసంగం ప్రారంభిస్తున్నట్లు రాహుల్ తెలిపారు. భారతీయుల గురించి రాజ్యాంగంలో లేదని, కానీ మనుస్మృతి బారతీయ ఆలోచనలతో ఉందన్నారన్నారు. శతాబ్దాలుగా మనుస్మృతి దేశం ఎలా నడవాలో తెలిపిందన్నారు. కాబట్టి మనుస్మృతే చట్టం అన్నారు. ఈ మాటలన్నీ సావర్కర్ వే అన్నారు. భారత రాజ్యాంగాన్ని పక్కకుబెట్టేలా ఆయన పుస్తకం రాశారన్నారు. ఈ మాటలకు మీరు కట్టుబడి ఉంటారా అని బీజేపీని ఆయన ప్రశ్నించారు. పెరియార్, బసవన్న, పూలే, అంబేద్కర్, గాంధీ గురించి మాట్లాడేందుకు బీజేపీ ఆలోచిస్తోందని, కానీ వీరి కంటే ముందు భారత్ ఎలా ఉందో ఇప్పుడు అలాగే తిరిగి మార్చేందుకు ప్రయత్నిస్తున్నారని రాహుల్ ఆరోపించారు. ఈ సందర్భంగా ద్రోణాచార్యుడు, ఏకలవ్యుడి కథను రాహుల్ సభలో వినిపించారు. ద్రోణాచార్యుడు ఏ విధంగా అయితే ఏకలవ్యుడికి కీలకమైన బ్రొటనవేలు తీసుకున్నాడో అలాగే బీజేపీ ఇప్పుడు దేశ ప్రజల వేలును తీసుకునేందుకు ప్రయత్నిస్తోందని రాహుల్ విమర్శించారు. అదానీకి ధారావిని రాసిస్తారని, ఇందుకోసం అక్కడి చిన్న వ్యాపారుల బొటనవేలు తీసేస్తారని బీజేపీని ఉద్దేశించి రాహుల్ వ్యాఖ్యానించారు. దేశంలో నిజాయితీగా వ్యాపారం చేసుకునే వ్యాపారుల వేళ్లను అదానీ కోసం తీసేసుకుంటారన్నారు. లేటరల్ ఎంట్రీ పేరుతో పేదల వేళ్లు తీసేసుకుంటున్నారని విమర్శించారు. ఏకలవ్యుల తరహాలో దేశంలో యువత వివిధ పరీక్షల కోసం సిద్ధమయ్యే వారని, ఉదయం లేచి పరుగులు తీసేవారని, కానీ అగ్నివీర్ తెచ్చి వాళ్ల వేలు కోసేశారన్నారు. ఇవాళ రైతులపై టియర్ గ్యాస్ ప్రయోగిస్తున్నారని, వాళ్లు మద్దతు ధర అడుగుతుంటే అదానీ, అంబానీ కోసం వాళ్ల వేళ్లు కోసేస్తున్నారని రాహుల్ ఆరోపించారు. దేశంలో గుత్తాధిపత్యం ఉండాలని, అగ్నివీర్ ఉండాలని రాజ్యాంగంలో ఎక్కడా రాసిలేదన్నారు. హత్రాస్ లో బాలికను గ్యాంగ్ రేప్ చేసిన వాళ్లు బయట తిరుగుతున్నారని, కానీ బాలిక కుటుంబాన్ని ఇంట్లో పెట్టి నిర్బంధించారన్నారు. గ్యాంగ్ రేప్ కు గురైన బాలిక అంత్యక్రియలు కూడా జరగనివ్వలేదన్నారు. బీజేపీ అధికారంలో ఉన్న యూపీలో రాజ్యాంగం అమలు కావడం లేదని, మనుస్మృతి అమలవుతోందన్నారు. హత్రాస్ బాలిక కుటుంబాన్ని సురక్షిత ప్రాంతానికి తరలించకపోతే ఇండియా కూటమి స్వయంగా ఆ పని చేస్తుందన్నారు. సంభాల్ లో మసీదు వివాదం జరిగితే ఐదుగురు దీంతో సంబంధం లేని అమాయకుల్ని కాల్చిచంపేసారని రాహుల్ ఆరోపించారు. ఓ మతాన్ని మరో మతంతో గొడవలు పెట్టాలని, దళిత కుటుంబాన్ని ఇంట్లో నిర్బంధించాలని రాజ్యాంగంలో ఎక్కడ ఉందని ప్రశ్నించారు. దేశంలో రాజ్యాంగం అమలు చేయాలనేది ఇండియా కూటమి డిమాండ్ అన్నారు. బీజేపీ ఎవరెవరి వేళ్లను ఎక్కడ కోసిందో తాము కుల గణన చేసి నిరూపిస్తామన్నారు. అలాగే 50 శాతం రిజర్వేషన్ల గోడను కూడా ఇక్కడే బద్దలు కొడతామన్నారు.

## సినిమా వాళ్లకు చట్టాలు వర్తించవా?



**హైదరాబాద్, మహా :** సినిమా చూడడానికి వెళ్లిన అభం శుభం తెలియని మహిళ ప్రాణాలను బలి తీసుకున్న సినిమా నటులను చట్ట ప్రకారం అరెస్టు చేస్తే పెడ బొబ్బలు పెడుతున్న రాజకీయ పార్టీల నాయకులు సినిమా నటులు, ఇదే మహిళా చనిపోయినప్పుడు ఎందుకు ఖండించలేదని దేశంలో పేదవారికి ఒక చట్టం, ఉన్నోనికి ఇంకొక చట్టం ఉంటుందా అని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించారు. సినిమా నటులైనంతమాత్రాన చట్టాలకు, నిబంధనలకు అతీథులు కారనే విషయం రాజ్యాంగబద్ధమైన పదవులలో ఉన్న వారికి తెలియదా అని సినీ నటుడు అల్లు అర్జున్ అరెస్టుపై ఖండించిన నేతలపై జాజుల ఫైర్ అయ్యారు. భారతదేశ పౌరురాలు అయినటువంటి ఒక మహిళ,తన కన్న బిడ్డల్ని తల్లిదండ్రులని, భర్తని వదిలిపెట్టి చనిపోతే అమె మరణం పట్ల ఇదే రాజకీయ నాయకులు కనీసం సానుభూతి తెలపలేదని, వారి కుటుంబాన్ని కూడా పరామర్శించలేదని, ఇలాంటి మానవత్వం లేని నాయకులు సినిమా వాళ్ళ సానుభూతి కోసం తెగ బాధపడుతూ దేశ స్వాతంత్ర సమరయోధులు దేశభక్తులు అరెస్ట్ అయినట్లు బావించి అల్లు అర్జున్ అరెస్ట్ పై పోటీపడి ఖండించడం చాలా బాధాకరమన్నారు. సినిమా పరిశ్రమకు ఎవరు వ్యతిరేకం కాదని, కానీ సినిమాలను పూర్తిగా వ్యాపార చేసి,చట్ట విరుద్ధమైన, సమాజ విలువలకు వ్యతిరేకంగా యువత పెడధోరణి పట్టించే విధంగా సినిమాలు తీస్తూ పైగా ఏదో దేశ ఉద్ధారకుల్లాగా ఆడి కార్లలో పోజు గొడుతూ ఊరేగింపులు చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాట మాడడం ఎంతవరకు సమంజసం అన్నారు. సినీ పరిశ్రమ పెద్దలు ఇప్పటికైనా ఆలోచించాలని ఒకప్పుడు సందేశాత్మకంగా, సమాజాన్ని సక్రమంగా నడిపించే సినిమాలు తీశారని కానీ నేడు ఇందుకు విరుద్ధంగా పూర్తిగా గ్రాఫిక్స్ సినిమాలు తీస్తూ, ఉన్నది లేనట్టు లేనిది ఉన్నట్టు సినిమాలో తీస్తూ వేల కోట్ల రూపాయలు సంపాదిస్తూ కోట్లాదిమంది భారతీయ నవ యువకుల మెదల్లకు చెదలు పట్టిస్తున్నారని అయన ఆరోపించారు అలాగే ఇంకొక వైపు సినీ నటుడు మోహన్ బాబు ఒకవైపు తాను సీనియర్ సిటిజన్ అని చెప్పుకుంటూనే కవరేజ్ కోసం వెళ్ళిన మీడియా పైన అకారణంగా దాడి చేసి గాయపరచడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు మీడియా పై మోహన్ బాబు చేసిన దాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని చట్ట ప్రకారం మోహన్ బాబుపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సినిమా నటుల విషయంలో నిన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిన దాంట్లో తప్పేం లేదని సీఎం నిజాలే మాట్లాడారని, దాన్ని తాము సమర్థిస్తున్నామని ఆయన తెలిపారు. సినిమాలను సామాజిక బాధ్యతగా భావించి తీసేవారిని అభినందిస్తామని సినిమాలను పూర్తిగా వ్యాపారంతో సమాజాన్ని భ్రష్టు పట్టించే విధంగా తీసే వాళ్లను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. సెన్సార్ సమాజ హితం కోసమే సినిమా పరిశ్రమ పాటుపడేలా, సమాజ హితం కోరి విలువలతో కూడిన సినిమాలను తీసే విధంగా రాష్ట్ర ప్రభుత్వా దృష్టి సారించాలని శ్రీనివాస్ గౌడ్ కోరారు.

## నా ఇంటికే మార్కింగ్ వేస్తారా



**హైదరాబాద్, మహా :** నా ఇంటి స్థలం ఇచ్చే ప్రసక్తే లేదు అంటూ తన ఇంటి వద్ద మార్కింగ్ చేసేందుకు వెళ్లిన అధికారులపై మండిపడ్డ మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డి. ఆయనతోపాటు నటుడు, ఏపీకి చెందిన టీడీపీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కూడా తీవ్ర అసంతృప్తితో ఉన్నట్టు ప్రచారం జరుగుతున్నది. హైదరాబాద్ లోని కేబీఆర్ పార్క్ చుట్టూ ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు ఫ్లై ఓవర్లు, అండర్ పాసులు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో టెండర్ల దశలోనే వివాదాస్పదంగా మారడంతో ప్రభుత్వ యంత్రాంగానికి సవాల్‌గా మారింది భూసేకరణ ప్రక్రియ.

## అద్వానీకి అస్వస్థత

**మహా:** భారత మాజీ ఉప ప్రధాని, బీజేపీ కురువృద్ధుడు ఎల్. కె అద్వానీ అస్వస్థతకు గురయ్యారు. దీంతో శనివారం ఉదయం అద్వానీని ఆయన కుటుంబ సభ్యులు అపోలో ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అద్వానీ ఆరోగ్యం నిలకడగానే ఉందని సమాచారం. అద్వానీ వయసు ప్రస్తుతం 97 సంవత్సరాలు. వృద్ధాప్యం కారణంగా ఆయన పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు వైద్యులు తెలిపారు. రెండు నెలల క్రితం కూడా అద్వానీ అనారోగ్య సమస్యలతో ఆసుపత్రిలో చేరారు. ఢిల్లీలోని ఎయిమ్స్ లో చికిత్స తీసుకున్నారు. కాగా, అద్వానీ అస్వస్థతకు గురయ్యారని తెలియడంతో బీజేపీ శ్రేణులు, ఆయన అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అద్వానీ తొందరగా కోలుకోవాలని ప్రార్థనలు చేస్తున్నారు.

## లంబాడాలకు మంత్రివర్గంలో చోటు కల్పించాలి

**హైదరాబాద్, మహా :** త్వరలో జరుగనున్న మంత్రివర్గ విస్తరణలో లంబాడా సామాజిక ర్గానికి మంత్రివర్గంలో చోటు కల్పించాలని ఆలిండియా బంజారా సేవా సంఘం డిమాండ్ చేసింది. ఉప్పల్ లోని వెలుగు గుట్ట అమ్మవారి దేవాలయంలో బంజారా సేవా సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఇస్లావత్ రామచంద్ర నాయక్ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర స్థాయి ఆత్మీయ సమ్మేళనంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు, రాష్ట్ర కమిటీ ప్రతినిధులు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు హాజరయ్యారు. ఏకపక్షంగా మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ రాష్ట్ర అధ్యక్షుడిగా బంజారా సేవా సంఘం నియమావలికి వ్యతిరేకంగా నియమించినట్లు సమావేశం అభిప్రాయ.పడింది. రాములు నియామకాన్ని సమావేశం ఏకగ్రీవంగా వ్యతిరేకించింది. రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయిలో ఎవరికి పదవి ఇచ్చినా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నియమాలి లోబడే జరగాలని నేతలన్నారు. తెలంగాణ ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడిని నిబంధన ప్రకారం ఎంపిక జరగాలని డిమాండ్ చేశారు.

## అర్జున్ అరెస్టులో చట్టం పని చేయడానికి చాలా కారణాలు !

హైదరాబాద్, మహా : చట్టం తన పని తాను చేసుకుపోయిందని అల్లు అర్జున్ కేసులో రేవంత్ రెడ్డి ప్రకటించారు. తన వద్దే హోంశాఖ ఉంది కాబట్టి ఆయన బాధ్యత తీసుకుని అరెస్టును సమర్థించారు. అయితే మధ్యంతర బెయిల్ వచ్చినా ఓ రోజు ఖచ్చితంగా జైలులో ఉంచడంతో .. చట్టం ఇంత పవర్ ఫుల్ గా పని చేయడానికి ఏదో బలమైన కారణం.. బలమైన వ్యక్తి ప్రోద్బలం ఉందని స్పష్టంగా అర్థం చేసుకోవచ్చని అనుకోవచ్చు. అదేమిటన్నది మాత్రం హైలెవల్ సర్కిల్స్‌కు మాత్రమే రూఢీగా తెలుసు. మిగతా జరిగే ప్రచారం అంతా రూమర్సే. అర్జున్‌ను అరెస్టు చేస్తారన్న ప్రచారం అసలు లేదు. అలాంటి ప్రయత్నం చేస్తారని కూడా అనుకోలేదు. ఎందుకంటే ఆయన తనపై నమోదు చేసిన కేసును క్వాష్ చేయాలని హైకోర్టుకు వెళ్లారు. గతంలో నంద్యాలలో ఇలాగే ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నమోదు చేసిన కేసును ఏపీ హైకోర్టు క్వాష్ చేసింది. దాంతో ఈ కేసులోనూ ఆయనకు మెరిట్ ఉంటుందని అనుకున్నారు. సహజంగా న్యాయస్థానాల్లో ఇలాంటి పిటిషన్లు ఉన్నప్పుడు సెలబ్రిటీలు, ప్రముఖ వ్యక్తుల్ని చట్టాలు అరెస్టు చేయడానికి సాహసించవు. కానీ అర్జున్ విషయంలో అది జరగలేదు. అరెస్టు చేశారు. అయితే అర్జున్ కు ఉన్న హై ప్రొఫైల్ సోర్సులతో ఒకటికి, రెండు కోర్టుల్లో భిన్నంగా ప్రయత్నించి సక్సెస్ అయ్యారు. కానీ ఆయనను ఒక్క రోజు అయినా జైలులో ఉంచాలన్న చట్టం పట్టుదల ముందు విఫలమయ్యారు. ఓ రోజంతా జైల్లో ఉన్నారు. చట్టం ముందు అందరూ సమానమే. కానీ ఇలాంటి అరెస్టులు, న్యాయాలు సెలబ్రిటీలకు, సమాజంలో పలుకుబడి ఉన్న వారికి ప్రత్యేకంగా ఉంటాయి. మొత్తంగా అర్జున్ అరెస్టు.. కేవలం తొక్కిసలాట ఘటన కారణం కాదని.. అంతకు మించి ఉన్నాయని గుసగుసలు వినిపిస్తున్నాయి.

EDITORIAL ఎడిటోరియల్

# హై వోల్టేజ్ లో తెలంగాణ పాలిటిక్స్

**తెలంగాణ రాజకీయాలు హైవోల్టేజ్ కు చేరాయి. విపక్ష నేత కేటీఆర్ యాక్టివ్ గా ఉండి.. చాలా విషయాల్లో ముఖ్యమంత్రి రేవంత్ పనిని సులభం చేస్తున్నాడన్న అభిప్రాయాలు వినబడుతున్నాయి. అపుడు నాగార్జున విషయంలోనైనా, ఇటు అల్లు అర్జున్ విషయంలోనైనా, తెలంగాణ తల్లి విగ్రహం విషయంలోనైనా రేవంత్ పట్టుదలకు కేటీఆరే కారణమన్న చర్చా ఉంది. చట్టం తన పని తాను చేసుకుపోయిందని అల్లు అర్జున్ కేసులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. తన వద్దే హోంశాఖ ఉంది కాబట్టి ఆయన బాధ్యత తీసుకుని అరెస్టును సమర్థించారు. అయితే మధ్యంతర బెయిల్ వచ్చినా ఓ రోజు ఖచ్చితంగా జైలులో ఉంచడంతో .. చట్టం ఇంత పవర్ ఫుల్ గా పని చేయడానికి బలమైన కారణం కనబడుతూనే ఉంది. పాలకపార్టీలు డైవర్షన్ అంశాలపై నిరంతరం ప్రయోగాలు చేస్తూనే ఉంటాయి.**

*- తాజా రాజకీయ పరిణామాలపై ఎఎన్ఎన్ సిఈవో, జర్నలిస్ట్ కంది రామచంద్రారెడ్డి వీకెండ్ ఎనాలసిస్*



కంది రామచంద్రారెడ్డి
వీకెండ్ అనాలసిస్

తెలంగాణ రాజకీయాలు హైవోల్టేజ్ కు చేరాయి. విపక్ష నేత కేటీఆర్ యాక్టివ్ గా ఉండి.. చాలా విషయాల్లో ముఖ్యమంత్రి రేవంత్ పనిని సులభం చేస్తున్నాడన్న అభిప్రాయాలు వినబడుతున్నాయి. అపుడు నాగార్జున విషయంలోనైనా, ఇటు అల్లు అర్జున్ విషయంలోనైనా, తెలంగాణ తల్లి విగ్రహం విషయంలోనైనా రేవంత్ పట్టుదలకు కేటీఆరే కారణమన్న చర్చా ఉంది. చట్టం తన పని తాను చేసుకుపోయిందని అల్లు అర్జున్ కేసులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. తన వద్దే హోంశాఖ ఉంది కాబట్టి ఆయన బాధ్యత తీసుకుని అరెస్టును సమర్థించారు. అయితే మధ్యంతర బెయిల్ వచ్చినా ఓ రోజు ఖచ్చితంగా జైలులో ఉంచడంతో .. చట్టం ఇంత పవర్ ఫుల్ గా పని చేయడానికి బలమైన కారణం కనబడుతూనే ఉంది. పాలకపార్టీలు డైవర్షన్ అంశాలపై నిరంతరం ప్రయోగాలు చేస్తూనే ఉంటాయి. ముందస్తు ప్రచారం లేకుండా.. అల్లు అర్జున్ అరెస్ట్ కావడం చిత్రపరిశ్రమను షాక్ కు గురిచేసింది. అయితే తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక.. చిత్ర పరిశ్రమ పెద్దలు ముఖ్యమంత్రి విషయంలో వ్యవహరించిన తీరు ప్రభుత్వపెద్దల మనసునొప్పించింది. ముంబైలో ఫడ్నవిస్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి బాలీవుడ్ చిత్రపరిశ్రమ అంతా రాజకీయాలకు అతీతంగా హాజరైంది. టాప్ హీరోలతో పాటు జాహ్నవికపూర్ లాంటి హీరోయిన్లు కూడా హాజరయ్యారు. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తే ప్రముఖులు ఎవరూ హాజరుకాలేదు. దేశంలోనే ప్రతిష్టాత్మకంగా ఎయిర్ షో నిర్వహిస్తే.. దానికీ హాజరుకాలేదు. బెనిఫిట్ షోలకు అనుమతులు ఇచ్చినా, అన్ని రకాలుగా ప్రభుత్వపరంగా సహకరించినా పార్టీలు పక్కనపెట్టి తెలంగాణను, ప్రభుత్వాన్ని ఓన్ చేసుకోకపోవడంపై అన్నివర్గాల్లోనూ నారాజ్ ఉంది. ఇటీవల అల్లు అర్జున్ విజయోత్సవ వేడుకలో ముఖ్యమంత్రి పేరు సరిగా పలకకపోవడాన్ని కేటీఆర్ మీడియా సమావేశాల్లో చెప్పారు. ప్రభుత్వం సహకరించిన వాళ్ళే అవమానిస్తున్నారని ఎత్తిచూపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన గద్దర్ అవార్డులను కూడా చిత్రపరిశ్రమ లైట్ తీసుకుంది. దీంతో ప్రభుత్వం చిత్రప్రముఖుల తీరుపై ఆగ్రహంగా ఉంది. ప్రభుత్వంలో ఏ పార్టీ ఉంటే.. ఈ పరిశ్రమ పెద్దలకు ఏం పని అని, ఎవరున్నా బాలీవుడ్ తరహాలో ఒకేరకంగా ఉండొచ్చు కదా. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు ఉన్నా, వైఎస్ ఆర్ ఉన్నా.. సహకరించారు కదా అన్న ప్రశ్నలు ఉదయిస్తున్నారు.








## జాతీయచర్చగా అల్లు అర్జున్ అరెస్ట్

### ట్రెండింగ్ లో తెలంగాణ

### మా ప్రభుత్వం సామాన్యులపక్షం అంటూ రేవంత్ సమర్థన



అల్లు అర్జున్ పుష్ప సిరీస్ తో జాతీయ స్థాయిలో మంచి ఇమేజ్ తెచ్చుకున్నారు. జాతీయ ఉత్తమ నటుడి అవార్డుకూడా గెలుచుకున్నారు. పుష్ప2 వేయికోట్ల కలెక్షన్లను దాటిందని ఢిల్లీ వేదికగా ప్రకటించిన మరుసటి రోజే, ఢిల్లీ నుండి వచ్చిన ఆదేశాలతో హైదరాబాద్ లో అల్లు అర్జున్ అరెస్ట్ అయ్యారు. ఇంతకూ ఢిల్లీలో ఏం జరిగింది? రాజకీయ ఆసక్తిని ప్రదర్శించడమే ఇందుకు కారణమా? బేడీల మళ్ళింపు పథకమా? లేక తెరవెనుక ఇంకా పెద్ద కారణం ఉందా? అన్నది ముందుముందు స్పష్టంగా తెలుస్తుంది. గతంలో నంద్యాలలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నమోదు చేసిన కేసును ఏపీ హైకోర్టు క్వాష్ చేసింది దాంతో ఈ కేసులోనూ ఆయనకు మెరిట్ ఉంటుందని అనుకున్నారు. సహజంగా న్యాయస్థానాల్లో ఇలాంటి పిటిషన్లు ఉన్నప్పుడు సెలబ్రిటీలు, ప్రముఖ వ్యక్తుల్ని చట్టాలు అరెస్టు చేయడానికి సాహసించవు. కానీ అర్జున్ విషయంలో అది జరగలేదు. అరెస్టు చేశారు. అయితే అర్జున్ కు ఉన్న హై ప్రొఫైల్ సోర్సులతో ఒకటికి, రెండు కోర్టుల్లో భిన్నంగా ప్రయత్నించి సక్సెస్ అయ్యారు. కానీ ఆయనను ఒక్క రోజు అయినా జైలులో ఉంచాలన్న చట్టం పట్టుదల ముందు విఫలమయ్యారు. ఓ రోజంతా జైల్లో ఉన్నారు. చట్టం ముందు అందరూ సమానమే. కానీ ఇలాంటి అరెస్టులు, న్యాయాలు సెలబ్రిటీలకు, సమాజంలో పలుకుబడి ఉన్న వారికి ప్రత్యేకంగా ఉంటాయి. మొత్తంగా అర్జున్ అరెస్టు.. కేవలం తొక్కిసలాట ఘటన కారణం కాదని.. అంతకు మించి ఉన్నాయనేది పెద్దలకు తెలుసు. ఇక సోషల్ మీడియాలో అల్లు అర్జున్ అరెస్ట్ పై సానుభూతి చూపడం తప్ప అరెస్ట్ తప్పన్న వారు తక్కువ. సామాన్యుల్లో రేవంత్ రెడ్డి ఇమేజ్ మరింతగా పెరిగింది. నాడు నాగార్జున ఎన్ కన్వెన్షన్ ను కూల్చినపుడుఎలా మద్దతు దొరికిందో.. ఇపుడు అర్జున్ విషయంలోనూ ఇంచుమించుగా అదే స్థాయి కనిపించింది. అందుకే అరెస్ట్ తర్వాత ఆచితూచి స్పందించిన సీఎం, సాయంత్రం వరకు వచ్చిన ఫీడ్ బ్యాక్ తో పూర్తిస్థాయిలో సమర్థించుకున్నారు. రేవంత్ స్టారాధిస్టార్, పెద్దోళ్ళను లెక్కచేయని మొనగాడు అన్న ఇమేజ్ తెచ్చుకున్నారు. పెద్దోళ్ళకు మద్దతుగా ఎంతమంది నేతలు స్పందిస్తే, దీనిపై ఎంత రచ్చ జరిగితే ముఖ్యమంత్రి రేవంత్ ఇమేజ్ సామాన్యుల్లో అంత పెరుగుతుంది.





## మరిన్ని అరెస్ట్ లు

- కేటీఆర్ అరెస్ట్ ను ముందే ఖండిస్తున్న నేతలు
- అల్లు అర్జున్ అరెస్ట్ తర్వాత జాతీయ మీడియాలోనూ వైఖరి బహిర్గతం

కేటీఆర్ అరెస్ట్ కు రంగం సిద్ధమైందని బిఆర్ఎస్ నేతలు చెబుతున్నారు. అరెస్ట్ కు ముందే రాష్ట్రం అగ్నిగుండం అవుతుందంటూ ప్రకటనలు ఇస్తున్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య ఏర్పడుతుందని బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొందరు హెచ్చరిస్తున్నారు. కేటీఆర్ పై కేసునమోదుకు, విచారణకు గవర్నర్ అనుమతినిచ్చారు. అదే అరెస్ట్ కు సంకేతమని గులాబీనేతలు భావిస్తున్నారు. అల్లు అర్జున్ అరెస్ట్ తర్వాత పరిణామాలు అంచనావేసిన ప్రభుత్వం కేటీఆర్ అరెస్ట్ పైనా సన్నద్ధమవుతున్నామన్న వాతావరణం ఏర్పరిచారు. మరోవైపు మోహన్ బాబు అరెస్ట్ పైనా ప్రచారం ఉంది. తెలంగాణ పోలీసు అంటే నేరం చేసిన వారి గుండెల్లో భయం పుట్టాలని రేవంత్ ప్రకటించారు. అయితే ప్రతీకార రాజకీయాలు కాకుండా.. ప్రజాభిప్రాయానికి అనుగుణంగా పాలకులు వ్యవహరించాల్సి ఉంటుంది.








**రచనలకు ఆహ్వానం**

ప్రతీరోజు ప్రచురితమయ్యే ఎడిట్ పేజీకి దేశ, రాష్ట్ర రాజకీయాలు, అంతర్జాతీయ పరిణామాలు, ప్రభుత్వాల తీరుతెన్నులు, వివిధ రంగాలపై విశ్లేషణలు, వ్యాసాలు, తాజా అంశాలపై అభిప్రాయాలు పంపండి.

మీ రచనలు పంపాల్సిన చిరునామా:
editor@mahaadaily.com | whatsapp- 7436939999

# నిద్రించేటప్పుడు పుస్తకం చదివితే..?

**రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న ప్రస్తుత సమాజం టెక్నాలజీతో పరుగులు తీస్తుంది. ప్రతిదానిని టెక్నాలజీకి అనుసందానం చేస్తూ తమ పనులు క్షణాల్లో పూర్తయ్యేలా ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఏ రకంగా చూసినా కూడా అందులో అధునాతనం కనిపించేలా చూసుకుంటున్నారు.**



**మహా :** రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న ప్రస్తుత సమాజం టెక్నాలజీతో పరుగులు తీస్తుంది. ప్రతిదానిని టెక్నాలజీకి అనుసందానం చేస్తూ తమ పనులు క్షణాల్లో పూర్తయ్యేలా ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఏ రకంగా చూసినా కూడా అందులో అధునాతనం కనిపించేలా చూసుకుంటున్నారు. ఈ క్రమంలో నాటి నుంచి వస్తున్న అలవాట్లకు స్వస్తి పలుకుతున్నారు. అయితే, వాటి విలువ తెలిసిన పలువురు ఆ విధానాలను కంటిన్యూ చేస్తునే ఉన్నారు. వాటి వల్ల ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో సవివరంగా వారు వివరిస్తున్నారు. వాటిల్లో ఒకటి పుస్తక పఠనం. ప్రజెంట్ జనరేషన్ పుస్తకాలను చదివేందుకు అనాసక్తి చూపిస్తున్నారు. ప్రతిదీ మొబైల్స్, కంప్యూటర్స్, ట్యాబ్స్ లలో చదివేందుకే ఎక్కువగా మొగ్గుచూపుతున్నారు. అయితే, ఈ విషయమై వైద్య నిపుణులు, ప్రముఖులు, పుస్తక ప్రియులు మాట్లాడుతూ పుస్తక పఠనం వల్ల కలిగే ఉపయోగాలు వివరిస్తున్నారు. 'పుస్తకాలను చదివేందుకు చాలామంది ఇంట్రెస్ట్ చూపడంలేదు. ఎలక్ట్రానిక్ వస్తువులు, ఇతర మార్గాల్లో పుస్తకాలను చదివేందుకు ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు. కానీ, పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకుంటే వాటి వల్ల కలిగే లాభాలు అన్నీ ఇన్నీ కావు. ఒక పుస్తకం చదవడం వల్ల మనిషికి విజ్ఞానం పెంపొందడమే కాకుండా మంచి నడవడిక అలవాటవుతుంది. క్రమం తప్పకుండా పుస్తకాలను చదివితే మానసిక ప్రశాంతత కలుగుతుంది. మానసిక ఆరోగ్య సమస్యలు సైతం దరి చేరవు. ముఖ్యంగా చాలామంది పని ఒత్తిడి, బిజీ బిజీ షెడ్యూల్ లేదా ఇతర పలు కారణాల వల్ల చాలామంది నిద్రలేమీ సమస్యతో బాధపడుతుంటారు. ఇటువంటివారికి పుస్తక పఠనం వల్ల నిద్రలేమీ సమస్య పరార్ అవుతుంది. పుస్తకాలను చదివితే వెంటనే నిద్ర రావడమే కాదు.. మంచి నిద్ర మీ సొంతమవుతుంది. చాలామందికి నిద్రపోయే ముందు పుస్తకాలను చదివే అలవాటు ఉంటుంది. ప్రతిరోజూ వారు నిద్రించేముందు పుస్తకాలను చదువుతుంటారు. దీనితోపాటు పాటు పుస్తకాలను చదివితే మరో ప్రయోజనం కూడా మీ సొంతమవుతుంది. అదేమంటే... నరాలు కూడా పూర్తిగా రిలాక్స్ అవుతాయి. దీంతో మీరు ఆరోగ్యంగా ఉంటారు. అలసట, ఒత్తిడి, ఇతర అనారోగ్య సమస్యలు అస్సలే మీ దరి చేరవు. జ్ఞాపకశక్తి కూడా పెరుగుతుంది. పుస్తకాలను చదవడం అలవాటుగా చేసుకుంటే మీ సంభాషణలో కూడా ఎదుటి వ్యక్తికి నచ్చేలా ఉంటుంది. పుస్తకాలను రెగ్యులర్ గా చదివేవారిలో చాలా మార్పులు గ్రహించొచ్చు. అవేమంటే.. పుస్తకాలు చదివే వారి కాన్సంట్రేషన్, రీజనింగ్, డెసిషన్ మేకింగ్, మెమోరీ పవర్... ఇవన్నీ కూడా సాధారణ వ్యక్తుల కన్నా బెటర్ గా ఉంటాయి' అని చెబుతున్నారు.

# సమిష్టి కృషితోనే కుష్టు నివారణ సాధ్యం

## రాష్ట్ర పరిశీలకులు డాక్టర్ ప్రదీప్ కుమార్



**ఆదిలాబాద్, మహా:** సమిష్టి కృషితోనే కుష్టు వ్యాధి నివారణ సాధ్యం అవుతుందని ఎల్సీడీసీ రాష్ట్ర పరిశీలకులు డాక్టర్ ప్రదీప్ కుమార్ అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ పట్టణంలోని తాటిగూడ, భాగ్యనగర్, గుడిహత్నూర్ పీహెచ్సీ పరిధిలోని జవహర్ నగర్, తోషం, ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని పలు కాలనీల్లో నిర్వహిస్తున్న కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక దశలోనే గుర్తించడమే లక్ష్యంగా కుష్టు వ్యాధిగ్రస్తుల ఇంటింటా సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమాజంలో దాగి ఉన్న కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించేందుకు ఈనెల రెండవ తేదీన ప్రారంభమైన సర్వే 15వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. శరీరంపై పాలిపోయిన రాగి రంగు మొద్దు బారిన మచ్చలు ఉన్నవారు తమ ఇంటికి వచ్చే ఆశా కార్యకర్తలకు చూపించాలన్నారు. ఆశా కార్యకర్తలు సైతం ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. 2027 సంవత్సరం కల్లా దేశాన్ని కుష్టు రహిత దేశంగా మార్చేందుకు సర్వేను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నివారణ అధికారి డాక్టర్ గజానన్, డిప్యూటీ పారా మెడికల్ అధికారులు వామన్ రావు, రమేష్, ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు శ్యాంసుందర్ శ్రీకాంత్, ఆరోగ్య పర్యవేక్షకులు సురేష్, సి ఓ రణిత ఆయా గ్రామాల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉన్నత విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా చొరవ చూపాలి
- ములుగు మండలం జగ్గన్నపేట ఏహెచ్ఎస్లో కలెక్టర్ సహపంక్తి భోజనం
- జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్





**ములుగు, మహా:** విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం, ఉన్నత విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. ప్రభుత్వం హాస్టల్ విద్యార్థులకు డైట్ చార్జీల పెంపు కార్యక్రమాన్ని శనివారం ములుగు మండలం జగ్గన్నపేట ఆశ్రమ పాఠశాలలో టీసీఆర్ అండ్ టీఐ డైరెక్టర్ సముజ్వల, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్ లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత విద్యను అందించడమే కాకుండా ప్రతీ విద్యార్థికి నాణ్యమైన పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశంతో 40 శాతం డైట్ ఛార్జీలను పెంచిందని తెలిపారు. విద్యార్థులు కడుపునిండా తిని కంటినిండా నిద్రపోవాలని, ప్రతీ సంవత్సరం విద్యార్థులకు అందించే ఆహారం విషయంలో టెండర్లను నిర్వహించడం జరుగుతుందన్నారు. టెండర్లో పాల్గొనేవారు ప్రభుత్వం ఇచ్చే నిధులతో పిల్లలకు సరైన ఆహారం అందించలేమని తమ దృష్టికి తీసుకురాగా ప్రభుత్వానికి నివేదించడం జరిగిందన్నారు. పెరిగిన ఖర్చులకు అనుగుణంగా డైట్ ఛార్జీలు పెంచడం ఆశించదగ్గ విషయమని కలెక్టర్ పేర్కొన్నారు. గత కొద్ది రోజుల క్రితం విద్యాకమిషన్ సభ్యులు జిల్లాలోని ఆరు ఆశ్రమ పాఠశాలలో పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారని వివరించారు. ఏడు రోజుల పాటు ఏరోజుకి ఏఆహారం అందిస్తున్నారనే విషయం తెలుసుకోవడానికి ప్రతీ పాఠశాలలో మెనూ లిస్ట్ ఏర్పాటు చేశామన్నారు. ఈ విషయం పిల్లల తల్లిదండ్రులకు తెలియజేయడం కోసమే సమావేశాన్ని ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థినీ విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూనే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవిచందర్ మాట్లాడుతూ.. గత పదేళ్లుగా విద్యార్థులకు డైట్ ఛార్జీలు పెంచలేదని, పెరిగిన ఖర్చులతో కాంట్రాక్టర్ సరైన భోజనం ఇచ్చేవారు కాదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించాలని డైట్ ఛార్జీలను పెంచిందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంచే జారీ చేయబడిన హాండ్ బుక్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ దివాకర, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవిచందర్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ డీడీ పోచం, డీఈవో జి. పాణిని, డీడబ్ల్యూఓ శిరీష, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# చట్టం ఎవరికి చుట్టం కాదు



**నిర్మల్, మహా:** చట్టం ఎవరికి చుట్టం కాదని తన పని తాను చేసుకుంటూ వెళుతుందని తెలంగాణ పంచాయతీరాజ్, స్త్రీశిశు సంక్షేమ శాఖా మంత్రి సీతక్క అన్నారు. నిర్మల్ జిల్లా కడెం మండలంలోని మారుమూల అటవీ ప్రాంతంలోగల గంగాపూర్ గ్రామంలోని వంతెన శంకుస్థాపనకు వచ్చిన మంత్రి సీతక్క మీడియా అడిగిన ప్రశ్నకు బదులిస్తూ చట్టం ముందు అందరూ సమానమేనని అన్నారు. సెలబ్రిటీ అయినా రాజకీయ నాయకుడయినా చట్టం తన పని తాను చేసుకుపోతుందన్నారు. తొక్కిసలాటలో ఒక మహిళ ప్రాణాలు కోల్పోయిందన విచారణ జరుగుతుందని, దోషులెవరైనా చట్టరీత్యా శిక్షార్హులేనన్నారు. ఆయన మామ చిరంజీవి కాంగ్రెస్ పార్టీకి చెందిన వారేనన్నారు. గతంలో ఆయన కేంద్ర మంత్రిగా కూడా పని చేశారని గుర్తు చేశారు. అంతేకాదు ఆయన సతీమణి సీఎంకు దగ్గరి బంధువైనప్పటికీ చట్టం ముందూ అందరూ సమానులేనన్నారు. అల్లు అర్జున్ పై ప్రభుత్వానికి ఎలాంటి కక్ష లేదన్నారు.

# మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ ధ్యేయం

## ఆదిలాబాద్ పర్యటనలో మంత్రి సీతక్క




**ఆదిలాబాద్, మహా:** మహిళలను కోటీశ్వరులను చేయడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ, జిల్లా ఇంచార్జి మంత్రి దనసరి సీతక్క అన్నారు. అదిలాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా శనివారం నేరడిగొండ మండలం లఖంపూర్ బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల కామన్ డైట్ మెనూ, హ్యాండ్ బుక్ ను ఆవిష్కరించి, విద్యార్థులతో కలిసి ఆమె భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యా బలమైన ఆయుధం, విద్యా ప్రాముఖ్యతను గుర్తించి ప్రతీ ఒక్కరూ చదువుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రమంతటా ఏకరీతి ఆహార ప్రణాళికను రూపొందించి ఘనంగా ప్రారంభించుకోవడం జరిగిందనీ, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేసిందన్నారు. శనివారం నేరడిగొండ మండలం లక్కంపూర్ ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో నూతన డైట్ మెనూ, హ్యాండ్ బుక్ ని ప్రారంభించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించి, వారి ఆరోగ్యం, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం విద్య పై ప్రత్యేక దృష్టి సారించి, విద్యార్థులను రేపటి భావిభారత పౌరులుగా తీర్చిదిద్ది, ముందు తరాలకు ఆదర్శంగా నిలిచేందుకు విద్యార్థులను బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నదని అన్నారు. ప్రజాపాలన ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా గురుకులాల్లో చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ హాస్టల్ లలో బలమైన ఆహారాన్ని అందించడం జరుగుతుందని, అలాగే విద్యా బలమైన ఆయుధమని విద్యా ప్రాముఖ్యతను గుర్తించి ప్రతీ ఒక్కరూ చదువుకోవాలని, విద్యా రాజ్యాంగం కల్పించిన హక్కు అని ఉచిత విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి సీతక్క అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులను పిలిపించినందులకు కారణం పెంచిన ఛార్జీల పెంపు పై వివరించేందుకేనని అన్నారు. వసతి గృహాల్లో విద్యార్థుల్లో ఉండడం వలన ప్రేమానురాగాలు పెరుగుతాయని, అలాగే పెద్దలు, తల్లిదండ్రుల పైన గౌరవ మర్యాదలు, విద్యార్థులు చదువుతోపాటు సంస్కారాన్ని అలవర్చుకోవాలని సూచించారు. సంస్కారం లేని విద్య నిష్ప్రయోజనం ఉచిత బస్సు సౌకర్యం, మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యం కల్పించేలా హైదరాబాద్ శిల్పారామం లో షాప్స్ మహిళలకు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విఠల్, శాసన సభ్యులు వెడ్మ బొజ్జు, అనిల్ జాదవ్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఐటీడీఏ పీఓ ఖుష్బూ గుప్తా, సబ్ కలెక్టర్ యువరాజ్ మార్మాట్, ట్రైనీ కలెక్టర్ అభిగ్యాన్ మాలవియ, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# హరిత వనం ప్రారంభం



**ఆదిలాబాద్, మహా:** అనంతరం బోథ్ ఎక్స్ రోడ్ వద్ద 180 హెక్టార్ల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన హరితవనాన్ని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తో కలిసి మంత్రి సీతక్క ప్రారంభించారు. అనంతరం క్లాక్ టవర్ ను పరిశీలించారు. బోథ్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని 7 మండలాలకు చెందిన ఇచ్చోడ, గుడిహత్నూర్, నేరడిగొండ, సిరికొండ, బజార్హత్నూర్, తలమడుగు, బోథ్ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్దిదారులకు మొత్తం 373 చెక్కులను మంత్రి సీతక్క అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా, అటవీశాఖ అధికారి ప్రశాంత్ బాజీరావ్ పాటిల్, అదనపు కలెక్టర్ శ్యామలా దేవి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌సీసీ విద్యార్థులకు పతకాలు




**నిర్మల్, మహా:** ఆదిలాబాద్ ఎన్‌సీసీ 32వ బెటాలియన్ పరిధిలో ఇటీవల నిర్వహించిన వార్షిక శిక్షణా శిబిరంలో ప్రతిభ కనబరిచిన క్యాడెట్స్ కి పతకాలను ప్రదానం చేశారు. నిర్మల్ పట్టణంలోని కస్బా ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు పథకాలు సాధించినట్లు అసోసియేట్ ఎన్‌సీసీ అధికారి, ఫస్ట్ ఆఫీసర్ యాటకారి సాయన్న తెలిపారు. క్యాంపు ద్వారా పిల్లలకు శారీరక, మానసికంగా, నాయకత్వ లక్షణాలు, సేవా దృక్పథం పెరుగుతుందని ఆయన తెలిపారు. 10 రోజుల క్యాంపులో భాగంగా నిర్వహించిన డ్రిల్ ఫిజికల్ శిక్షణ, సంస్కృతిక కార్యక్రమంలో పాఠశాలకు చెందిన బి అక్షిత మొదటి స్థానంలో నిలిచి బంగారు పతకం, ద్వితీయ స్థానంలో నిలిచిన అలేఖ్య, అమూల్య సిల్వర్ మెడల్స్ ను సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్యాడెట్లకు సర్టిఫికెట్లు ప్రదానం చేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు టీ వాణి, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సుల పరిష్కారానికి లోక్ అదాలత్ చక్కని వేదిక

## జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్ రావు




**ఆదిలాబాద్, మహా:** లోక్ అదాలత్ ను కేసుల సత్వర పరిష్కారానికి కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్ రావు సూచించారు. ఆదిలాబాద్ జిల్లాకేంద్రంలోని కోర్టు ప్రాంగణంలో గల డీఎల్ఎస్ఏ కార్యాలయ సమవేశ మందిరంలో శనివారం జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహించారు. రాజీమార్గం ద్వారానే పలువురు కక్షిదారుల కేసులను పరిష్కరించి సంబంధిత పత్రాలను వారికి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్ రావు మాట్లాడుతూ.... రాజీపడదగ్గ కేసుల పరిష్కారానికి జాతీయ లోక్ అదాలత్ మంచి వేదిక అని అన్నారు. కేసుల సంఖ్యను తగ్గించడంతో పాటు కక్షిదారులకు సైతం సమయం ఆదా అవుతుందని పేర్కొన్నారు. అధికారులు, న్యాయవాదులు, పోలీసులు సైతం మంచి సహకారం అందిస్తున్నారని, భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో కేసుల పరిష్కారానికి కృషి చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు శివరాంప్రసాద్, దుర్గారాణి, డీఎల్ఎస్ఏ కార్యదర్శి సౌజన్య, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నగేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షునిగా కొమురవెల్లి సతీష్.

**ములుగు, మహా:** ఆర్యవైశ్య మహాసభ ములుగు మండల అధ్యక్షునిగా కొమురవెల్లి సతీష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం ములుగులోని శివాలయంలో జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా కొమురవెల్లి సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా యాంసాని సురేష్, కోశాధికారిగా యాద సంపత్ లను ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడు సతీష్ మాట్లాడుతూ ఆర్యవైశ్య సోదరులందరినీ సంఘటితం చేసి ముందుకు వెళ్తామని, జిల్లా కేంద్రంలో ఆర్యవైశ్య కులదైవమైన శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి గుడి గురించి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాజాపా జిల్లా కోశాధికారి గంగిశెట్టి రాజ్ కుమార్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు కొమురవెల్లి రమేష్, సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప అరట్టు ఉత్సవం



**నిర్మల్, మహా:** నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో అయ్యప్ప అరట్టు ఉత్సవాన్ని అయ్యప్ప స్వాములు, భక్తులు ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప ఆలయం నుండి పట్టణ ప్రధాన వీధుల్లో అయ్యప్ప స్వామి పల్లకిని ఊరేగించారు. మంగళ వాయిద్యాలు, మహిళల మంగళ హారతులు, భక్తుల భజన పాటలతో పల్లకి ఊరుగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వాములు పల్లకిని అత్యంత భక్తిశ్రద్ధలతో మోస్తూ స్వామియే శరణమయ్యప్ప అంటూ శరణు ఘోష చేశారు. గోదావరి వరకు పాదయాత్రగా చేరి అయ్యప్ప స్వామికి గంగజలతో అభిషేకం చేశారు. పల్లకి సేవలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వైల్డ్ లైఫ్ యాక్ట్ ను కేంద్రం నవీకరించాలి

- గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుంది
- రూ. 22 కోట్లతో గంగాపూర్ వంతెనకు శంకుస్థాపన చేసిన మంత్రి సీతక్క



**నిర్మల్, మహా:** నిర్మల్ జిల్లా కడెం మండలంలోని మారుమూల అటవీ ప్రాంతమైన గంగాపూర్ లో రూ. 22 కోట్లతో చేపట్టే గంగాపూర్ వంతెనకు తెలంగాణ రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, గత 70 సంవత్సరాల నుండి మారుమూల ప్రాంతాల ప్రజలకు రవాణా సౌకర్యం లేక వాగు దాటలేక, గర్భిణీ స్త్రీలు, వృద్ధులు, పసిపాపలు ఎన్నో ఇబ్బందులు పడుతూ మృతి చెందిన దాఖలాలు కూడా ఉన్నాయన్నారు. అన్ని ఇబ్బందులకు ఇప్పుడు పరిష్కారం లభించిందన్నారు. ఈ జిల్లాకు ఇన్చార్జిగా ఉండి ఈ ప్రజల కష్టాలను తీర్చగలుగుతున్నందుకు గర్విస్తున్నానన్నారు. ఎన్నికల ముందు బొజ్జు పటేల్ ఇచ్చిన హామీ ప్రకారం గెలుపొందిన తర్వాత ఏడు గ్రామాల ప్రజల చిరకాల వాంఛ నెరవేరిందని తెలిపారు. మారుమూల ప్రాంతాలకు రోడ్ల సౌకర్యాన్ని నిలిపివేస్తున్న వైల్డ్ లైఫ్ అధికారులకు ఒక విన్నపాన్ని తెలియజేస్తున్నామన్నారు. వైల్డ్ లైఫ్ యాక్ట్ కంటే ముందే తాము ఈ ప్రాంతాల్లో నివసిస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం వైల్డ్ లైఫ్ యాక్టును వెంటనే సమీక్షించాలన్నారు. అడవులను, జంతువులను, కాపాడుతూ మారుమూల ప్రాంతాల్లో నివసించే ప్రజలకు కనీస అవసరాలు రోడ్డు, రవాణా, మంచినీటి సౌకర్యం, ఆస్పత్రులు, పాఠశాలలు నిర్మించుకోవడానికి అవకాశం కల్పించాలన్నారు. ఈ రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న ఇద్దరు కేంద్ర మంత్రులు పార్లమెంటులో చర్చించి, ఉత్తర తెలంగాణలోని అచ్చంపేట నుండి అదిలాబాద్ వరకు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్న ప్రజల కష్టాలు తీరేవిధంగా ఏర్పాటు చేయాలన్నారు. పాత ఊర్లకు రోడ్డు సౌకర్యానికి పర్మిషన్ ఇవ్వాలని మంత్రి మీడియా ముందు తెలియజేశారు.

# సీఎం రేవంత్ చిత్రపటానికి పాలాభిషేకం




మంచిర్యాల, మహా: మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కవ్వాల్ ఆశ్రమ పాఠశాలలో నూతనంగా పెంచిన మెస్ ఛార్జీల మెనును విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి జీసీసీ చైర్మన్ కోట్నాక తిరుపతి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గడిచిన తొమ్మిది సంవత్సరాలలో ఏనాడు కూడా విద్యార్థుల పట్ల, వారి ఆరోగ్యం పట్ల గత ప్రభుత్వం ఎలాంటి శ్రద్ధ చూపలేదని విమర్శించారు. మెస్ ఛార్జీలు పెంచకుండా విద్యార్థుల జీవితాలతో ఆడుకుందని ఆరోపించారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మెస్ ఛార్జీలను దాదాపు నలబై శాతం పెంచి విద్యార్థుల పక్షాన నిలిచిందన్నారు. విద్య, వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, అందుకే సీఎం రేవంత్ కు ధన్యవాదాలు తెలుపుతూ పాలాభిషేకం చేసి సంబరాలు చేసుకున్నామని అన్నారు.

# లోక్ అదాలత్ కు భారీ స్పందన

## - జిల్లా ఎస్పీ గౌష్ ఆలం



**ఆదిలాబాద్, మహా:** డిసెంబర్ 14న జరిగిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమానికి జిల్లా ప్రజల నుండి భారీ స్పందన వచ్చిందని జిల్లా ఎస్పీ గౌష్ ఆలం తెలిపారు. శనివారం పోలీసు ముఖ్య కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేస్తూ లోక్ అదాలత్ కార్యక్రమంలో పరిష్కరించిన కేసుల వివరాలను వెల్లడించారు. రాజీమార్గమే రాజమార్గం అంటూ జిల్లా ప్రజలు విశేష స్పందనను చూయించి రాజీ కుదుర్చుకొని ఇరు వర్గాల కాక్షిదారులు విజయవంతంగా కేసులను పూర్తి చేసుకున్నారని తెలిపారు. జిల్లాలో మొత్తం 1732 కేసులు పరిష్కరించబడినట్లు తెలిపారు. కేసులను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషిస్తూ విధులను నిర్వర్తించిన కోర్టు డ్యూటీ అధికారులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా పోలీసు వ్యవస్థతో వివిధ సమావేశాలు ఏర్పాటు చేస్తూ లోక్ అదాలత్ విజయవంతం కావడానికి కృషి చేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే ప్రభాకర్ రావు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు పోలీస్ శాఖ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతిరోజు శాంతి భద్రతల సమస్యలను పరిరక్షిస్తూ అదేవిధంగా కోర్టు డ్యూటీ విధులను పర్యవేక్షిస్తూ లోక్ అదాలత్ విజయవంతం కావడానికి కృషిచేసిన డీసీఆర్బీడీ ఎస్పీ బి సురేందర్ రెడ్డి, ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, సైబర్ క్రైమ్ డీఎస్పీ హసిబిల్లా, సిబ్బంది హకీం, వెంకటమ్మ, సుభాష్ యాదవ్, శేఖర్, వెంకటేష్, సిబ్బంది తదితరులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# సమగ్ర శిక్షా పే స్కేల్ వర్తింపజేయాలి

## ఎస్టీయూ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సదానందం గౌడ్



ములుగు, మహా: రాష్ట్రంలోని సమగ్ర శిక్షా ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేసి పే స్కేల్ వర్తింపజేయాలని ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానందం గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ములుగు జిల్లా కేంద్రంలో సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మె ఐదవ రోజుకుచేరుకోగా శనివారం సదానందం గౌడ్ మద్దతు తెలిపి మాట్లాడారు. సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి మాట్లాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి ఏ.సదయ్య, ములుగు జిల్లా అధ్యక్షుడు శిరుప సతీష్, ఏళ్ల మధుసూదన్, పోరిక శంకర్, సోలం క్రిష్ణయ్య, రమేష్, రాంబాబు, మూడ్ కసన్ సింగ్, మహ్మద్ హమీద్, పి.రవి చందర్, చల్లా భాస్కర్ రెడ్డి, సోమిడి కరుణాకర్, కుమార్ పాడియా, జీవనప్రియ, ఎండీ ఫిరోజ్, సుజాత, రమేష్, స్వాతి, స్వప్నలత, ప్రవీణ్, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.




# ప్రధాని మోదీపై ఎంపీ అసదుద్దీన్ ఆగ్రహం

**న్యూఢిల్లీ, మహా :** దేశ ప్రజలకు మతస్వేచ్ఛ ఉందని ఆర్టికల్ 26 చెబుతోందని, మతపరమైన, స్వచ్ఛంద సేవా కార్యకలాపాల కోసం సంస్థలను ఏర్పాటు చేసే స్వేచ్ఛను ఈ ఆర్టికల్ దేశ ప్రజలకు ఇచ్చిందని హైదరాబాద్ ఎంపీ, మజ్లిస్ పార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. కానీ ప్రధాని మోదీ మాత్రం వక్ఫ్ బోర్డుతో రాజ్యాంగానికి సంబంధం లేదని చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ ఇలాంటి వ్యాఖ్యలు చేసేముందు ఒకసారి రాజ్యాంగంలోని ఆర్టికల్ 26 ను చదువుకోవాలని సూచించారు. ఇంతకీ ప్రధానికి రాజ్యాంగ పాఠాలు చెబుతోంది ఎవరో చెప్పాలని ఎద్దేవా చేశారు. బలముంది కదా అని వక్ఫ్ ఆస్తులను బలప్రయోగంతో దోచేసే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ భుజానికి ఎత్తుకున్న జాతీయవాదమనేది సాంస్కృతికపరమైది కాదని, అది మతపరమైనదని అన్నారు. మసీదుల వ్యవహారాన్ని తెరపైకి తెచ్చి మూకదాడుల ద్వారా దేశంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే కుట్రలు జరుగుతున్నాయని మండిపడ్డారు. మైనార్టీలు అధికారాన్ని కలిగి ఉండడాన్ని ఎవరూ ఇష్టపడడం లేదని వాపోయారు. ఈ దేశంలో మైనారిటీలకు హక్కులున్నాయని, ఈ హక్కులను కాలరాసేందుకు ప్రయత్నించడం దారుణమన్నారు. కేంద్ర ప్రభుత్వం మతాన్ని అడ్డుపెట్టుకుని దేశాన్ని పాలించాలనుకోవడం వల్లే సమస్యలు ఉత్పన్నమవుతున్నాయన్నారు. దేశాభివృద్ధి, సంక్షేమంలో మైనారిటీల పాత్రను ఎవరూ కాదనలేరని రాజ్యాంగంపై పార్లమెంట్ లో జరిగిన సందర్భంగా ప్రసంగించిన ఓవైసీ పేర్కొన్నారు.



# తిరుమల లడ్డూ కల్తీ వెనుక సిట్ నివేదిక సిద్ధం

**తిరుపతి, మహా :** తిరుమల లడ్డూ కల్తీ ఘటన విచారణ కీలక దశకు చేరుకుంది. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ఏర్పాటైన సిట్ విచారణ ముమ్మరంగా సాగుతోంది. తిరుపతిలోనే మకాం వేసి సిట్ అధికారులు అన్ని కోణాల్లో విచారణ కొనసాగిస్తున్నారు. లడ్డూ తయారీ కేంద్రం మొదలు..నెయ్యి సరఫరా కంపెనీల వరకు వివరాలు సేకరించారు. పలు రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. ప్రాథమిక నివేదికను సిద్ధం సిట్ సిద్ధం చేసింది. సంచలనం రేకెత్తించిన తిరుమల లడ్డూ కల్తీ ఘటన విచారణలో కీలక అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. సుప్రీం కోర్టు ఆదేశాలతో ఇప్పటికే సీబీఐ జేడీ నేతృత్వంలోని ఏర్పాటైన సిట్ వేగవంతం చేసింది. తిరుమలలో లడ్డూ తయారీ పోటును పరిశీలించింది. కావాల్సిన సమాచారం సేకరించింది. తిరుమలకు నెయ్యి టెండర్లు కాంట్రాక్టర్ల ఖరారు పైన ఆరా తీసింది. తిరుమలకు నెయ్యి సరఫరా చేసిన కంపెనీలను పరిశీలించింది. ఏఆర్ డెయిరీలో విచారణ చేసింది. కొన్ని ఫైల్స్ ను స్వాధీనం చేసుకుంది. అక్కడి సిబ్బందిని విచారణ చేసింది. నెయ్యి సరఫరా చేసిన సమయంలో లారీల డ్రైవర్లను కూడా సిట్ బృందం విచారించింది. ఇప్పటి వరకు విచారణలో వెలుగులోకి వచ్చిన అంశాలను టీం సభ్యులు సీబీఐ ఉన్నతాధికారులకు నివేదించారు. తిరుపతి కేంద్రంగా సిట్ తమ కార్యాలయం ఏర్పాటు చేసుకుంది. అక్కడే టీటీడీ అన్ని వసతులు కల్పించింది. నెయ్యి సరఫరాలో లోపాలపైన ప్రాథమిక అవగాహనకు వచ్చినట్లు తెలుస్తోంది. అదే విధంగా నెయ్యి సరఫరా చేసే కంపెనీలే సరఫరా చేసాయా, మధ్యలో ఇతర కంపెనీల జోక్యం ఉందనే ఆరోపణలపైన చెక్ పోస్టుల నుంచి సమాచారం సేకరించారు. అదే విధంగా తిరుమలకు చేరిన నెయ్యి శాంపిల్స్ లాబ్ లో ఏ విధంగా పరిశీలన చేస్తున్నారు, నాణ్యత ఏ మేర నిర్ధారణ అవుతుందనే అంశాలను పరిశీలించారు. ఇక, తిరుపతిలో మకాం వేసిన సిట్ టీం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీబీఐ డైరెక్టర్‌కు దర్యాప్తు వివరాలు తెలిపారు. అంతకు ముందు టీటీడీ ఈవో శ్యామలరావును సిట్ సభ్యులు కలిసారు. దర్యాప్తునకు కావాల్సిన సమాచారం కోరింది. నెయ్యి కొనుగోలుకు సంబంధించి విచారణలో తేలిన అంశాలతో ప్రాథమిక నివేదిక సిద్ధం చేసిన సిట్ ఉన్నతాధికారులను నివేదించినట్లు సమాచారం.

## కొత్త కలర్ ఆప్షన్‌లో మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా..
# మోటరోలా ఎడ్జ్ 50 నియో..!



ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ మోటరోలా తన మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా, మోటరోలా ఎడ్జ్ 50 నియో ఫోన్లు కొత్త కలర్ ఆప్షన్ లో తీసుకొస్తున్నది. పాంటోన్ కలర్ మొచ్చా మౌజ్ రంగులో వచ్చే ఏడాది వస్తాయని తెలిపింది. మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా ఫోన్ 6.9 అంగుళాల ఫుల్ హెచ్డీ+ ఎల్టీపీఓ పోలెడ్ మెయిన్ డిస్ ప్లే, 4అంగుళాల కవర్ స్క్రీన్, మోటరోలా ఎడ్జ్ 50 నియో ఫోన్ 6.4 అంగుళాల ఫ్లాట్ ఎల్టీపీఓ పోలెడ్ డిస్ ప్లే కలిగి ఉంటాయి.మొచ్చా మౌజ్ కలర్ ఆప్షన్ లో వస్తున్న మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా, మోటరోలా ఎడ్జ్ 50 నియో ఫోన్లు సెలెక్టెడ్ గ్లోబల్ మార్కెట్లలో మాత్రమే లభిస్తాయి. భారత్ మార్కెట్లో లభిస్తుందా? లేదా? అన్న సంగతి వెల్లడి కాలేదు. మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా ఫోన్ మిడ్ నైట్ బ్లూ, స్ప్రింగ్ గ్రీన్, పీచ్ ఫజ్ కలర్ ఆప్షన్లు, మోటరోలా ఎడ్జ్ 50 నియో ఫోన్ నాటికల్ బ్లూ, పయోంకియా, లాట్టే, గ్రిసైల్లె షేడ్స్ లో ఆవిష్కరించారు. మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా ఫోన్ 12 జీబీ ర్యామ్ విత్ 512 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.99,999లకు లభిస్తుంది. 6.9 అంగుళాల ఫుల్ హెచ్డీ+ మెయిన్ స్క్రీన్, 4 అంగుళాల ఔటర్ డిస్ ప్లే కలిగి ఉంటుంది. క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 8ఎస్ జెన్ ఎస్వోసీ, 45 వాట్ల వైర్డ్ చార్జింగ్ మద్దతుతో 4000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ ఉంటుంది. ద్యుయల్ 50మెగా పిక్సెల్ రేర్ కెమెరాలు, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 32మెగా పిక్సెల్ కెమెరా ఉంటాయి.

## మారుతి కార్ల ధరలు
# మరింత పైకి
### 4 శాతం వరకు పెంచబోతున్న సంస్థ

న్యూఢిల్లీ, డిసెంబర్ 6 : కార్ల తయారీలో అగ్రగామి సంస్థయైన మారుతి సుజుకీ కూడా కొనుగోలుదారులకు షాకిచ్చింది. నూతన సంవత్సరంలో వాహనాలు కొనుగోలు చేసేవారి జేబులకు మరిన్ని చిల్లులు పడనున్నాయి. జనవరి నుంచి కార్ల ధరలను 4 శాతం వరకు పెంచుతుండటమే ఇందుకు కార ణం. ఉత్పత్తి వ్యయం పెరగడంతోపాటు నిర్వహణ ఖర్చులు అధికమవడం వల్లనే కార్ల ధరలు పెంచాల్సి వస్తున్నదని కంపెనీ బీఎస్ఈకి సమాచారం అందించింది. సంస్థ తీసుకున్న తాజా నిర్ణయంతో ఆయా మాడళ్లు నాలుగు శాతం వరకు పెరగనున్నాయి. ఫారెక్స్ మార్కెట్లో కరెన్సీ హెచ్చుతగ్గుదలకారణంగా సంస్థపై పడుతున్న అదనపు భారాన్ని తగ్గించుకోవడంలో భాగంగా కొంతమేర ధరలు పెంచినట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం సంస్థ ఆల్టో నుంచి మల్టీ-యుటిలిటీ వాహనమైన ఇన్విక్టో మాడల్‌ను దేశీయంగా విక్రయిస్తున్నది. ఇప్పటికే హ్యుందాయ్ మోటర్ రూ.25 వేల వరకు ధరలు పెంచగా, లగ్జరీ కార్ల తయారీ సంస్థయైన మెర్సిడెజ్-బెంజ్, బీఎండబ్ల్యూ, ఆడీలు తమ వాహన ధరలు పెంచుతున్నట్లు ఇప్పటికే ప్రకటించాయి కూడా.

### మహీంద్రా, ఎంజీ కూడా..

మహీంద్రా, ఎంజీ మోటర్ కూడా వాహన ధరలను పెంచబోతున్నట్లు ప్రకటించాయి. జనవరి 1 నుంచి అమలులోకి వచ్చేలా వాహన ధరలను 3 శాతం వరకు పెంచుతున్నట్లు తెలిపింది. రవాణ ఖర్చులతోపాటు ఇతర ఖర్చులు పెరగడం వల్లనే ధరలు పెంచాల్సి వచ్చిందని పేర్కొంది.




# కింగ్‌ఫిషర్ టవర్స్‌లో కోట్లు ఖరీదైన ఫ్లాట్‌ను కొనుగోలు చేసిన ఇన్ఫీ నారాయణమూర్తి




ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి లగ్జరీ అపార్ట్‌మెంట్‌ను కొనుగోలు చేసినట్లు తెలిసింది. బెంగళూరులోని ప్రఖ్యాత కింగ్‌ఫిషర్ టవర్స్‌లో రూ.50 కోట్లు వెచ్చించి విలాసవంతమైన ఫ్లాట్‌ను కొనుగోలు చేసినట్లు సమాచారం. నివేదికల ప్రకారం.. నాలుగు బెడ్‌రూమ్‌ల ఈ ఫ్లాట్ 8,400 చదరపు అడుగుల విస్తీర్ణంలో 16వ అంతస్తులో ఉంది. మొత్తం ఐదు విలాసవంతమైన కార్లను పార్క్ చేసుకోవచ్చు. ముంబైకి చెందిన ఓ వ్యాపారవేత్త నుంచి ఈ ఫ్లాట్‌ను మూర్తి కొనుగోలు చేశారు. కాగా, నాలుగేళ్ల క్రితం నారాయణమూర్తి భార్య సుధామూర్తి అదే కాంప్లెక్స్‌లోని 23వ అంతస్తులో రూ.29 కోట్లతో ఫ్లాట్‌ను కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. కింగ్‌ఫిషర్ టవర్స్ బెంగళూరు నడిబొడ్డున యూబీ సిటీలో ఉంది. ఇది కింగ్ ఫిషర్ అధినేత విజయ్ మాల్యా పూర్వీకుల ఇళ్లు ఉన్న స్థలం. దాదాపు 4.5 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ స్థలాన్ని విజయ్ మాల్యా ప్రెస్టీజ్ గ్రూప్ రెండు కలిసి అభివృద్ధి చేశాయి. 34 అంతస్తుల కింగ్‌ఫిషర్ టవర్స్‌లో మూడు బ్లాక్‌లు ఉన్నాయి. వీటిలో 81 అల్ట్రాలగ్జరీ అపార్ట్‌మెంట్‌లు ఒక్కొక్కటి 8,000 చదరపు అడుగుల విస్తీర్ణం కంటే ఎక్కువ స్థలంలో ఉన్నాయి. 2010లో ప్రాజెక్ట్ మొదటిసారి ప్రారంభించబడినప్పుడు, ఫ్లాట్‌లు చదరపు అడుగులకు రూ.22,000 చొప్పున అమ్ముడయ్యాయి. ప్రస్తుతం మూర్తి చదరపు అడుగు రూ.59,500తో కొనుగోలు చేసినట్లు తెలిసింది.

# త్వరలో ఐపీఓకు ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా..!




దక్షిణ కొరియా ఎలక్ట్రానిక్స్ మేజర్ ఎల్‌జీ అనుబంధ ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా త్వరలో ఐపీఓకు రానున్నది. ఇందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ స్టాక్ మార్కెట్ల నియంత్రణ సంస్థ 'సెబీ'కి ముసాయిదా పత్రాలు సమర్పించింది. పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) రూపంలో ఈ ఐపీఓ జరుగబోతున్నది. రూ.15,237 కోట్ల నిధుల సేకరణ లక్ష్యంతో ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా ఐపీఓకు వెళుతోంది. ఈ ఐపీఓలో ఎల్‌జీ ప్రమోటర్ సంస్థ 'ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఐఎన్సీ 10.18 కోట్ల షేర్లు విక్రయిస్తుంది. మోర్గాన్ స్టాన్లీ, యాక్సిస్ క్యాపిటల్, బోఫా సెక్యూరిటీస్, సిటీ గ్రూప్ బుక్, జేపీ మోర్గాన్ సంస్థలు ఐపీఓ మేనేజర్లుగా వ్యవహరిస్తాయి. దక్షిణ కొరియా ఆటో మేజర్ హ్యుందాయ్ మోటార్ ఇండియా ఐపీఓ ద్వారా రూ.27 వేల కోట్ల నిధులు సేకరించిన కొన్ని రోజులకే ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా ఐపీఓకు వెళ్లడం ఆసక్తికర పరిణామం. దేశంలో ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా.. వాషింగ్ మిషన్లు, టీవీలు, ఏసీలు, రిఫ్రిజిరేటర్లు విక్రయిస్తున్నది.

## జానీ మాస్టర్ పై
# అల్లు అర్జున్ కుట్ర





**హైదరాబాద్, మహా :** ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అరెస్టు తెలుగు రాష్ట్రాలలోనే కాదు దేశవ్యాప్తంగా ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారింది. సంధ్య థియేటర్ వద్ద పుష్ప టు బెనిఫిట్ షో సందర్భంగా అల్లు అర్జున్ వెళ్లిన సమయంలో జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ చనిపోవడంతో పాటు ఆమె కుమారుడు తీవ్రగాయాల పాలై ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఇక ఈ ఘటనతో అల్లు అర్జున్ పైన చిక్కడపల్లి పోలీసులు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. నిన్న ఆయనను అరెస్ట్ చేసి కోర్టు ముందు హాజరుపరచగా కోర్టు ఆయనకు 14 రోజుల రిమాండ్ విధించింది. ఆపై తెలంగాణ హైకోర్టు అల్లు అర్జున్ కు మధ్యంతర బెయిలు జారీ చేసింది. దీంతో ఈ రోజు తెల్లవారుజామున అల్లు అర్జున్ చంచల్గూడా జైలు నుండి రిలీజ్ అయ్యారు. ఈ టోటల్ ఎపిసోడ్ పైన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు ప్రభుత్వ చర్యను సమర్థిస్తుంటే మరికొందరు అల్లు అర్జున్ పైన కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని అందుకే ఇంత దారుణంగా అరెస్ట్ చేశారంటూ వ్యతిరేకిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అల్లు అర్జున్ అరెస్ట్ వ్యవహారంపైన సంచలన వ్యాఖ్యలు చేశారు. జానీ మాస్టర్ కేసు ప్రస్తావన తెచ్చి మరీ అల్లు అర్జున్ ను టార్గెట్ చేశారు. జానీ మాస్టర్ జైలుకు వెళ్లడంలో అల్లు అర్జున్ కుట్ర ఉందని, ఆ ఉసురు తగిలే ఇప్పుడు అల్లు అర్జున్ కూడా జైలుకు వెళ్లాడంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రముఖ కొరియోగ్రాఫర్ అయిన జానీ మాస్టర్ కు జాతీయ అవార్డు ను ప్రకటించడం అల్లు అర్జున్ జీర్ణించుకోలేకపోయాడని ఈ క్రమంలోనే నేషనల్ అవార్డు తనకు ఒకరికి మాత్రమే ఉండాలన్న ఆలోచనతో కుట్ర చేశారన్నారు. జానీ మాస్టర్ వద్ద పనిచేసే అసిస్టెంట్ కొరియోగ్రాఫర్ తో కేసులు పెట్టించి జైలుకు పంపించారని తీన్మార్ మల్లన్న ఆరోపించారు. జానీ మాస్టర్ కు బెయిల్ రాకుండా సుప్రీంకోర్టు దాకా వెళ్ళినట్టు గుర్తు చేశారు. ఇక జానీ మాస్టర్ కు బెయిల్ వచ్చిన తర్వాత కూడా ఆయన నేషనల్ అవార్డు వెనక్కి తీసుకోవాలని సంచలన ఆరోపణలు చేశారు. జానీ మాస్టర్ జైలుకు వెళ్ళాడు కాబట్టి నేషనల్ అవార్డు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసిన విషయాన్ని గుర్తు చేసి ఇప్పుడు అల్లు అర్జున్ కూడా నేషనల్ అవార్డు వెనక్కి ఇస్తాడా అంటూ ప్రశ్నించారు .ఇక ఇదే సమయంలో పుష్ప సినిమా పైన కూడా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఎర్రచందనం దొంగతనం చేస్తే నేషనల్ అవార్డు ప్రకటిస్తారా అంటూ తీన్మార్ మల్లన్న ప్రశ్నించారు. అందుకే పుష్ప సినిమా దెబ్బకు తాను సినిమాలు చూడడం మానేశానని పేర్కొన్నారు ఎర్రచందనం దొంగతనం చేయడం ద్వారా సమాజానికి ఏం సందేశం ఇచ్చినట్టు అవుతుందో చెప్పాలని ఇప్పటికే ప్రశ్నించిన తీన్మార్ మల్లన్న జానీ మాస్టర్ ఉసురు తగలడం కారణంగానే అల్లు అర్జున్ కు రాత్రంతా జైల్లో ఉన్నాడని సంచలన వ్యాఖ్యలు చేశారు.

# పూసుకుంట అభివృద్ధికి ప్రణాళిక


**అశ్వారావుపేట /దమ్మపేట, డిసెంబర్ 14, మహా:** దమ్మపేట మండలంలోని పూసుకుంట ఆదివాసీ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తుందని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, భద్రాచలం ఐటిడిఏ పీవో రాహుల్‌తో కలిసి పూసుకుంట గ్రామాన్ని సందర్శించిన ఆయన, అక్కడి ఆదివాసీ ప్రజల సమస్యలను పరిశీలించారు. అనంతరం అధికారులతో సమావేశం నిర్వహించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ, ఆదివాసీల ఆర్థిక స్థితిని మెరుగుపరచడానికి ఆధునిక వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడంతో పాటు పామ్ ఆయిల్ మొక్కలు పంపిణీ చేస్తామని తెలిపారు. వ్యవసాయానికి నీటి వసతి కోసం ఐటిడీఏ ద్వారా ఉచిత బోర్లు, మోటార్లు, సోలార్ విద్యుత్ వ్యవస్థలు అందిస్తామన్నారు. గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించేందుకు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అనుమతులు తీసుకుని బీటీ రోడ్డు నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు.

# లోక్ అదాలత్‌తో కేసుల పరిష్కారం సులభతరం




**ములుగు, మహా:** జాతీయ లోక్ అదాలత్ ద్వారా కేసుల పరిష్కారం ఎంతో సులభతరం అవుతోందని, రాజీ మార్గం ద్వారా ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న కేసుల పరిష్కారంతో కక్షి దారులు మానసికంగా సుఖంగా జీవిస్తున్నారని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ ఎస్విపి.సూర్య చంద్ర కళ పేర్కొన్నారు. జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో భాగంగా శనివారం ములుగు జిల్లాలో నిర్వహించిన కార్యక్రమం ద్వారా 1882 కేసులను పరిష్కరించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ.. రాజీయే రాజ మార్గమని, జాతీయ లోక్ అదాలత్ లో కక్షి దారులు తమ కేసులను రాజీ కుదుర్చుకొని, ప్రశాంతమైన జీవనాన్ని గడపుతున్నారన్నారు. లోక్ అదాలత్ ద్వారా కేసులను రాజీ చేసుకుంటే అప్పీల్ ఉండదని, ఇదే అంతిమ తీర్పు అని స్పష్టం చేశారు. లోక్ అదాలత్ లో మూడు బెంచీలను ఏర్పాటు చేశారు. అందులో 6 ఎంవీవోపి కేసులు, కాంపిన్సేషన్ ద్వారా రూ.7.5లక్షలు, కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు 336, సివిల్ 29, సమ్మరీ ట్రయల్ కేసులు 1503, ప్రీ లిటిగేషన్ బ్యాంకు, బిఎస్ఎన్ఎల్ కేసులు 23, బ్యాంకు రికవరీ ద్వారా రూ.13.01లక్షలు రాబట్టినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి టి.కన్నయ్య లాల్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జె సౌక్య, డీఎస్పీ ఎన్.రవీందర్, ములుగు బార్ అసోసియషన్ అధ్యక్షుడు ఎం.వినయ్ కుమార్, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె.రుదిర, సీఐ శంకర్, ప్రోహిబిషన్, ఎక్సైజ్ ఇనస్పెక్టర్ ఎం.సుధీర్ కుమార్, ఎస్సైలు సిహెచ్.వెంకటేశ్వరరావు , జె.సతీష్, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కె.సునీల్ కుమార్, న్యాయవాదులు వై.నర్సిరెడ్డి, సిహెచ్. వేణుగోపాల చారి, బి.చంద్రయ్య, మేకల మహేందర్, కె.రవీందర్, బి. స్వామిదాస్, డి.రామ్ సింగ్, వై.వెంకటేశ్వర్లు, ఆర్.రాజ్ కుమార్, బల్ల ప్రతాప్, ఎం.గట్టయ్య, పోలీసు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# వాజేడు ఎస్సై ఆత్మహత్యకు కారకురాలైన మహిళ అరెస్టు




**ములుగు, మహా:** ములుగు జిల్లా వాజేడు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ రుద్రారపు హరీష్ (29) ఆత్మహత్యకు కారకురాలైన మహిళను శనివారం అరెస్ట్ చేసినట్లు వెంకటాపురం పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. కుమార్ మీడియాకు తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలం దుదియా తండా గ్రామానికి చెందిన బానోతు అనసూర్య, అలియాస్ అనూష 7 నెలల క్రితం నుండి వాజేడు ఎస్సై హరీష్ కు ఫోన్లు చేస్తూ ఉండగా సాన్నిహిత్యం పెరిగిందన్నారు. ఈ క్రమంలో తనను తరచూ పెళ్లి చేసుకోమని వేధింపులకు గురి చేసేదని, పెళ్లికి నిరాకరిస్తే తనను శారీరకంగా వాడుకొని, తన జీవితం నాశనం చేశారని మీడియాకు, పోలీస్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని ఫోన్లో బ్లాక్ మెయిలింగ్ చేస్తూ బెదిరింపు చర్యలకు పాల్పడేదన్నారు. తీవ్ర మనోవేదనకు గురైన ఎస్ఐ రుద్రారపు హరీష్ ఈనెల రెండో తేదీన ఫెరిడో రిసార్ట్ కి వెళ్లి తన సర్వీసు రివాల్వర్ తో తల భాగంలో కాల్చుకొని ఆత్మ హత్య చేసుకున్నారన్నారు. ఎస్సై హరీష్ తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఆత్మహత్యకు కారకురాలైన బానోతు అనసూర్యను అరెస్టు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు కోర్టులో హాజరుపరచనున్నట్లు తెలిపారు. కాగా, ఎస్సై హరీష్ ఆత్మహత్య సంఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే.

# 11 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తాం




**సత్తుపల్లి, డిసెంబర్ 14, మహా.** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 11 వేల మంది నిరుద్యోగులకు డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన టీజీ యుటిఎఫ్ ఆరవ జిల్లా మహాసభలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా, వైద్యానికి పెద్ద పీట వేస్తుందని, ఉపాధ్యాయ పోస్టుల భర్తీ అత్యంత వేగంగా చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో 30 వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు బదిలీలు కల్పించి ఉపాధ్యాయుల పక్షపాతిగా రేవంత్ సర్కార్ నిలిచిందన్నారు. ఆర్థికపరమైన వెసులుబాటు లేనందున ఆయా అంశాల్లో మార్చి వరకు ఓపిక చేయాలన్నారు. ఆ తర్వాత అన్ని ఆర్థిక అంశాల్ని పరిష్కరించుకోగలుగుతం అన్నారు. పాఠశాలల అభివృద్ధికి ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని, గ్రామీణ ప్రజలతో మమేకమై నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. ముందుగా స్థానిక జవహర్ నగర్ లో ఏర్పాటు చేసిన యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయ నూతన భవనాన్ని ఎమ్మెల్సి అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రారంభించారు. ముందుగా యుటిఎఫ్ బాధ్యులు ఉపాధ్యాయులు పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి, జిల్లా అధ్యక్షులు జి నాగమల్లేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు చావా దుర్గాభవాని, నాయకులు బండి నరసింహారావు, డి రాజు, పి నాగేశ్వరరావు, రాజశేఖర్, జియావుద్దీన్, వీరబాబు, చెరుకు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి పర్యటనలో అనూహ్య సంఘటన

- వీరాభిమానిని అంటూ ముందుకు వచ్చిన విద్యార్థి
-పెన్నును గిఫ్టుగా ఇచ్చిన మంత్రి



**ఖమ్మం, మహా:** మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటనలో అనూహ్య సంఘటన చోటు చేసుకుంది. శనివారం సోషల్ వెల్ఫేర్ పాఠశాలను తనిఖీ చేసిన అనంతరం విద్యార్థులతో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్ రెడ్డిని చూసిన విద్యార్థి సార్ నేను మీ వీరాభిమానిని అంటూ ఓ విద్యార్థి ముందుకు వచ్చాడు. అనంతరం మంత్రిని చూసి ఆ విద్యార్థి కంతతడి పెట్టాడు. చలించిపోయిన మంత్రి శ్రీనివాస్ రెడ్డి ఆ విద్యార్థిని అక్కున చేర్చుకొని, ఏం చదువుతున్నావ్ అంటూ అడిగి తెలుసుకున్నారు. తాను ఏడవ తరగతి చదువుతున్నానంటూ మంత్రి వివరించాడు. అదేవిధంగా తమది నిరుపేద కుటుంబమని, తాను, తల్లిదండ్రులు పూరి గుడిసెలో జీవనం కొనసాగిస్తున్నామంటూ ఆ విద్యార్థి చెప్పుకొచ్చాడు. వెంటనే స్పందించిన మంత్రి శ్రీనివాస్ రెడ్డి ఇందిరమ్మ ఇల్లును కలెక్టర్ ద్వారా గిఫ్టుగా ఇస్తానంటూ ఆ విద్యార్థికి మంత్రి హామీ ఇచ్చారు. బాగా చదువుకుని, ఉన్నత శిఖరాలను అవరోధించాలంటూ స్వయంగా మంత్రి శ్రీనివాసరెడ్డి పెన్నును ఆ విద్యార్థికి గిఫ్టుగా అందించారు.

# పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పడేలా కామన్ డైట్
### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**ఖమ్మం, డిసెంబర్ 14: మహా.** రాష్ట్రంలో పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పడేలా ప్రజా ప్రభుత్వం కామన్ డైట్ కార్యక్రమాన్ని అమలు చేస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ఉప ముఖ్యమంత్రి, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ తో కలిసి మధిర నియోజకవర్గం బోనకల్ లోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల బాలుర పాఠశాలలో కామన్ డైట్ మెనూ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ మానవ వనరులే రాష్ట్రంలో బలమైన వనరులని, వీరి అభివృద్ధితోనే ఆధారపడి ఉందని అన్నారు.

# ఓటీటీలోకి వచ్చేసిన విశ్వక్‌సేన్

## 'మెకానిక్ రాకీ'



టాలీవుడ్ ఇండస్ట్రీలో యూత్‌లో మంచి క్రేజ్ ఉన్న కథానాయకుడు విశ్వక్‌సేన్. ఆయన సినిమా వస్తుందంటే అంచనాలు సర్వసాధారణం. అయితే రీసెంట్‌గా విశ్వక్ ప్రధాన పాత్రలో వచ్చిన తాజా చిత్రం 'మెకానిక్ రాకీ'. రవితేజ ముళ్లపూడి (డెబ్యూ) దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో మీనాక్షి చౌదరి, శ్రద్ధా శ్రీనాథ్ కథానాయికలుగా నటించారు. ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ యాక్షన్ కామెడీ ఫిల్మ్ యూత్‌ను ఆకట్టుకుంది. ఇప్పుడు తాజాగా ఓటీటీలోకి వచ్చేసింది ఈ చిత్రం. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్‌లో ఈ సినిమా ప్రస్తుతం స్ట్రీమింగ్ అవుతుంది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. బీటెక్‌ని మధ్యలోనే ఆపేసి తండ్రి రామకృష్ణ(నరేష్ వీకే) నడుపుతున్న గ్యారేజీలోనే మెకానిక్‌గా సెటిల్ అవుతాడు నగుమోము రాకేష్ అలియాస్ రాకీ(విశ్వక్‌సేన్). కార్లను బాగుచెయ్యడంతోపాటు, డ్రైవింగ్ కూడా నేర్పుతుంటాడు. ఓ రోజు రాకీ స్కూల్లో డ్రైవింగ్ నేర్చుకోవడానికి మాయ(శ్రద్ధా శ్రీనాథ్) అనే అమ్మాయి వస్తుంది. ఆ అమ్మాయికి డ్రైవింగ్ నేర్పే క్రమంలో ఇద్దరు ఫ్రెండ్స్ అవుతారు. తాను బీటెక్ మధ్యలో ఎందుకు మానేసింది... కాలేజ్‌లో తన స్నేహితుడు చెల్లెలు ప్రియ(మీనాక్షి చౌదరి)తో తన ప్రేమకథ.. ఇవన్నీ చెప్పడం మొదలుపెడతాడు రాకీ. అసలు ప్రియకు తనెందుకు దూరమయ్యాడు? వీరిద్దరూ విడిపోవడంలో తన స్నేహితుడి పాత్ర ఏంటి? ప్రియ కోసం రాకీ చేసిన సాహసం ఏంటి? అసలు మాయ ఎవరు? ఈ ప్రశ్నలకు సమాధానమే మిగతా కథ.



# పోలీస్ పాత్ర నాకు చాలా ప్రత్యేకం



రాణి ముఖర్జీ ప్రధాన పాత్రలో యష్‌రాజ్ ఫిల్మ్స్ పతాకంపై రూపొందిన బ్లాక్‌బస్టర్ 'మర్దానీ'. పదేళ్ల క్రితం విడుదలైన ఈ సినిమాకు 2019లో సీక్వెల్‌గా 'మర్దానీ 2' విడుదలైంది. ఈ రెండూ బాక్సాఫీస్ దగ్గర భారీ విజయాలను అందుకున్నాయి. 'మర్దానీ 2' విడుదలై శుక్రవారానికి అయిదేండ్లు పూర్తయిన సందర్భంగా 'మర్దానీ 3'కి సంబంధించిన మేకింగ్ వీడియోను యష్‌రాజ్ ఫిల్మ్స్ సంస్థ విడుదల చేసింది. ఇందులో రాణి ముఖర్జీ పోలీస్ ఆఫీసర్ శివానీ శివాజీరాయ్ పాత్రలో కనిపించారు. ఈ సందర్భంగా రాణి మాట్లాడుతూ 'వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచి 'మర్దానీ 3' షూటింగ్ మొదలుపెట్టబోతున్నాం. పోలీస్ డ్రెస్ వేసుకొని అద్భుతమైన పాత్ర చేయడం నాకెప్పుడూ ప్రత్యేకమే. ఆ పాత్ర ద్వారా మీనుంచి అమితమైన అభిమానాన్ని పొందాను. సమాజాన్ని కంటికి రెప్పలా కాపాడుతూ, బాధ్యతానిర్వహణలో ప్రాణత్యాగానికి సైతం వెనుకాడని పోలీసులకు ఈ సినిమా అంకితం. గత ఫ్రాంచైజీని మించేలా గూజ్‌బమ్స్ తెప్పించేలా అంచనాలకు మించి ఈ సినిమా ఉండబోతున్నది.' అని తెలిపారు. అభిరాజ్ మినవాలా దర్శకత్వం వహించనున్న ఈ చిత్రానికి రచన: ఆయుష్ గుప్తా, నిర్మాత: ఆదిత్య చోప్రా.

# కన్నడ నటుడు దర్శన్‌కు బెయిల్



కన్నడ నటుడు దర్శన్ తూగుదీపకు కర్ణాటక హైకోర్టు శుక్రవారం బెయిలు మంజూరు చేసింది. ఆయనతోపాటు ఆయన స్నేహితురాలు పవిత్ర గౌడ, మరో ఏడుగురు నిందితులు కూడా బెయిలును పొందారు. రేణుక స్వామి హత్య కేసులో వీరికి ఈ ఉపశమనం లభించింది. పవిత్ర గౌడకు స్వామి అసభ్యకర సందేశాలను పంపించారని నిందితులు ఆరోపిస్తున్నారు. జూన్ 8న స్వామి హత్య జరిగింది. అదే నెల 11న దర్శన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. దర్శన్ ప్రస్తుతం నడుము నొప్పికి దవాఖానలో చికిత్స పొందుతున్నారు. మిగిలిన నిందితులు జైలులో ఉన్నారు.



# సూర్యతో జోడీగా..

దక్షిణాది చిత్రసీమలో త్రిష హవా నడుస్తోంది. ప్రస్తుతం ఈ భామ ఏడు చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది. 'పొన్నియన్ సెల్వన్' సిరీస్ చిత్రాల భారీ సక్సెస్‌తో త్రిష దశ మారిపోయింది. వరుసగా అగ్ర హీరోల చిత్రాలను అంగీకరిస్తూ బిజీబిజీగా మారింది. తాజాగా ఈ భామ అగ్ర హీరో సూర్య 45వ చిత్రంలో కథానాయికగా ఖరారైంది. ఈ విషయాన్ని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. సూర్య నటిస్తున్న 45వ చిత్రం ఇటీవలే ప్రారంభమైంది. ఆర్జే బాలాజీ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని డ్రీమ్ వారియర్ పిక్చర్స్ పతాకంపై ఎస్‌ఆర్ ప్రకాష్ బాబు, ఎస్‌ఆర్ ప్రభు నిర్మిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్న ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది ద్వితీయార్థంలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. సూర్యత్రిష జోడీ విజయవంతమైన చిత్రాల్లో నటించారు. సుదీర్ఘ విరామం తర్వాత వీరు కలిసి నటిస్తుండటం విశేషం. త్రిష ప్రస్తుతం విశ్వంభర, థగ్‌లైఫ్, బ్యాడ్ అండ్ అగ్లీ వంటి భారీ చిత్రాల్లో నటిస్తున్నది.

### నీ నుంచి ఎంతో స్ఫూర్తి పొందాను..

# రానాకు సమంత బర్త్‌డే విషెస్



రానా దగ్గుబాటి పుట్టినరోజు నేడు. ఈ సందర్భంగా అభిమానులు ఆయనకు సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఇదే సమయంలో సినీ సెలబ్రిటీలు సైతం రానాకు విషెస్ తెలుపుతున్నారు. ఈ క్రమంలో స్టార్ నటి సమంత సైతం రానాకు ప్రత్యేకంగా బర్త్‌డే విషెస్ తెలియజేశారు. 'హ్యాపీ బర్త్ డే రానా. నువ్వు చేసే ప్రతి పనిలోనూ వంద శాతం ఫోకస్ పెడుతుంటావు. ఈ విషయంలో నీ నుంచి నేను ఎంతో స్ఫూర్తి పొందాను. నేను ఎప్పటికీ నీ అభిమానినే. దేవుడు ఆశీర్వాదులు నీకు ఎప్పుడూ ఉండాలి' అంటూ ఇన్‌స్టా వేదికగా పోస్టు పెట్టారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది.
కాగా, రానా ప్రస్తుతం సరికొత్త టాక్ షోతో ప్రేక్షకులను అలరిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే 'నం 1 యారి' అంటూ ఓటీటీలో సందడి చేసిన రానా.. ఇప్పుడు 'ది రానా దగ్గుబాటి షో' అనే పేరుతో అభిమానులను అలరిస్తున్నాడు. ఈ షో ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్‌లో నవంబర్ 23 నుంచి స్ట్రీమింగ్ అవుతోంది.

# వైవిధ్యమైన కథలో



విలక్షణ నటుడు చియాన్ విక్రమ్ కథానాయకుడిగా ఓ చిత్రం రూపొందనుంది. 'చియాన్ 63' వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కనున్న ఈ చిత్రానికి మడోన్ అశ్విన్ దర్శకుడు. అరుణ్ విశ్వ నిర్మాత. శుక్రవారం ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటనను మేకర్స్ విడుదల చేశారు. త్వరలో షూటింగ్ ప్రారంభం కానున్న ఈ సినిమా గురించి నిర్మాత మాట్లాడుతూ 'దేశంలోని అత్యుత్తమ నటుల్లో విక్రమ్ ఒకరు. మా సంస్థ నుంచి వస్తున్న మూడవ సినిమాలో హీరో ఆయన కావడం ఆనందంగా ఉంది. దర్శకుడు మడోన్ అశ్విన్ అద్భుతమైన స్క్రిప్ట్‌తో ఈ సినిమాను తెరకెక్కించనున్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులందరినీ అలరించే సినిమాగా నిర్మించనున్నాం. ఈ సినిమాకు సంబంధించిన ఇతర నటీనటుల వివరాలు త్వరలో తెలియజేస్తాం' అని తెలిపారు. శాంతి టాకీస్ పతాకంపై ఈ సినిమా రూపొందనుంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020,
PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com